
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 16 సంచిక 44 విశాఖపట్నం శుక్రవారం 06 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు /ప్రొడక్ట్స్ మీ ఇంటి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
CONTACT NO:7660027684




# స్వయంకృతాపరాధమే ఇలా చేసిందా?

అమరావతి: ఒకప్పుడు కమలం పొత్తుకోసం.. కమలం ఆశిస్సుల కోసం.. కమలం పెద్దల పిలుపు కోసం.. ఆపార్టీ గుమ్మం బయటే పడిగాపులు కాసిన పార్టీలు.. ఇప్పుడెందుకు అటువైపు చూడడం లేదు. కమలం పెద్దల అపాయింట్ వెంట్‌కోసం ఆరాటపడిన అధినేతలు.. ఇప్పుడెందుకు ఆ ఊసు ఎత్తడం లేదు. మీకు మీరే మాకు మేమే అన్న తరహాలో.. ఎవరి రాజకీయం వారు నడుపుతున్నారా? ఎవరి పొత్తు ధర్మం వారు పాటిస్తు న్నారా? ఎందుకిలా జరుగుతోంది అంటే.. స్వయం కృతాపరాధమే అన్నది కొందరి విశ్లేషణ.. దేనికైనా టైం రావాలిగా అన్నది మరొకందరి వివరణ. ఏపీలో బీజేపీ ఒంటరిగా నడకలేనా.. 2024లో ఆపార్టీతో కలిసి నడిచే పార్టీలు లేవా అన్న డీప్ డిస్కషన్ కాస్త గట్టిగా జరుగుతోంది.కర్నాటక ఎన్నికలకు ముందు బీజేపీ ఒకేమాట.. ఒకే పొత్తు అన్న తరహాలో ఏపీలో రాజకీయం నడిపించింది. జనసేనతో తప్ప టీడీపీతో కలిసే ప్రసక్తే లేదని ఆపార్టీ రాష్ట్ర నేతలు పదే పదే బల్లగుద్ది మరీ చెప్పారు. మరోవైపు టీడీపీ బీజేపీకి దగ్గరకు కావాలని తనవంతు ప్రయత్నాలు సాగిస్తూనే వచ్చింది. కానీ టీడీపీ స్నేహహస్తాన్ని కమలం తిరస్కరించింది. కారణం 2014 ఎన్నికల్లో తమతో కలిసి పోటీ చేసిన టీడీపీ.. 2019 ఎన్నికలకు ముందు ఫ్లేటు ఫిరాయించడం. బీజేపీ విధానాలపై జాతీయ స్థాయిలో విరుచుకపడ్డారు చంద్రబాబు. మోడీ ఖబడ్దార్ అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించడం కూడా బీజేపీకి కోపం తెప్పించింది. ఆనాటి చంద్రబాబు మాటలను కమలం గుర్తు చేసుకుని మరీ అలాంటి అవకాశవాద రాజకీయాలకు తాము దూరం అంటూ చెప్పుకొచ్చింది. అయితే బీజేపీతో నేరుగా బంధం బలపడకపోవడంతో.. జనసేనకు టీడీపీ దగ్గరయ్యే ప్రయత్నం చేసింది. విశాఖ ఘటనకు పవన్ కళ్యాణ్ ను చంద్రబాబు నేరుగా పరామర్శించడం.. తర్వాత చంద్రబాబుకు పలు సందర్భాల్లో జనసేన మద్దతు తెలపడం ఇలా టీడీపీ-జనసేన మధ్య బలపడసాగింది. ఇలా టీడీపీ జనసేనతో సన్నిహితంగా మెలుగుతూ.. బీజేపీతో టైఅప్ కోసం ప్రయత్నించింది. ఇటు పవన్ కల్యాణ్ సైతం ప్రభుత్వ ఓటు చీలకూడదంటే టీడీపీని కలుపుకుని పోవడమే మంచిదన్న అభిప్రాయం ఢిల్లీ పెద్దల ముందు వ్యక్తం చేస్తూ వచ్చారు. బీజేపీ రూట్‌మ్యాప్ కోసం జనసేన నెలలు తరబడి వెయిట్ చేసింది. ఈ సందర్భంలో ఓ రకంగా జనసేనంటీడీపీలను శాసించే స్థానంలో బీజేపీ ఉండేది.కానీ రోజులన్నీ ఒకేలా ఉండవ్ కదా. సీన్ కట్ చేస్తే కర్నాటక ఫలితాలు చేదు అనుభవాన్ని మగిల్చాయి. కమలం ఊహించని విధంగా పరాజయం చెందడం.. కాంగ్రెస్ పుంజుకోవడంతో బీజేపీ స్టాండ్ మారిపోయింది. టీడీపీకి ఫోన్లో కూడా అపాయింట్ మెంట్ ఇవ్వని బీజేపీ.. ఏకంగా ముఖాముఖీ మీటింగే పెట్టింది. టీడీపీ అధినేత చంద్రబాబుతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా.. ఆపార్టీ అధ్యక్షుడు నడ్డాతో కలిసి భేటీ అయ్యారు. వీరి భేటీలో పొత్తు అంశంపై కూడా చర్చించినట్లు వార్తలొచ్చాయి.

# వైసిపి భవిష్యత్తును తేలుస్తాం

## పవన్ కల్యాణ్ ఘాటు వ్యాఖ్యలు



ఏలూరు జిల్లా: ముదినేపల్లి బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. "నాపై దాడి చేయడానికి కార్యాలయాల చుట్టూ మోహరించారు. వైఎస్సార్ వైసీపీ భవిష్యత్‌ను తేలుస్తాం. మొత్తం 175 సీట్లు వైసీపీకే వస్తాయని చెబుతున్నారు. జనసేనకు 170 ఎమ్మెల్యే, 30 ఎంపీ సీట్లు ఉంటే ప్రతిపక్షాల ఊసే ఎత్తం. 175 సీట్లు వస్తాయన్న మీరు మాకు ఎందుకు భయపడడం. ఎన్డీఏ కూటమిలో ఉంటే లేకపోతే మీకు ఇబ్బంది ఏమిటీ. మీరు మమ్మల్ని చూసి భయపడుతున్నారంటే, మీరు బలహీనపడుతున్నారని అర్థం. జగన్ ఢిల్లీకి వెళ్లారు కదా.. తెలంగాణలో పాటు ఎన్నికలు కావాలని.. మీ సంగతి తేలుస్తాం. 2014లో రాష్ట్రంలో టీడీపీ, కేంద్రంలో బీజేపీ రాకుండా ఉంటే జనసేన పరిస్థితి ఏమిటీ. ఆ ఎన్నికల్లో గెలుస్తామన్న ఉద్దేశంతో వైసీపీ గూండాలు మా ఇంటి చుట్టూ తిరగడం మరిచిపోలేదు. మా గుండెలు జై భీమ్ అని కొట్టుకునే గుండెలు మావి. ఒక రోడ్డు వేయలేని ఒక సీఎంకు 175 సీట్లు ఎలా వస్తాయి. ఒక వంతెన వేయలేవు.. 2024లో ఓట్లు ఎలా అడుగుతావు. స్థానిక ఎమ్మెల్యే కొడుకు ఎలా కేసులు పెడుతున్నారో, వేధిస్తున్నారో చూస్తున్నాం. 2024లో వారి సంగతి చూస్తాం.. వారిని ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు. ఏ పోలీసులతో మమ్మల్ని ఇబ్బంది పెట్టారో.. వారి చేత మక్కెలిరగొట్టిస్తాం. భవిష్యత్తులో మన ఆస్తుల దస్తావేజులు మన దగ్గర ఉండవు.. మన ఆస్తులు జగన్ దగ్గర ఉంటాయంట. మా ఆస్తి పత్రాలతో మీకు ఏమిటీ సంబంధం. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కొడుకుకు కొమ్ములొచ్చాయి.. వాటిని ఇరగొడతాం. వైసీపీ రహిత రాష్ట్రంగా భవిష్యత్తులో చేస్తాం. జగన్.. మీ నాన్నకే భయపడలేదు. నువ్వెంత, నీ బతుకెంత." అని పవన్ కల్యాణ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.



## చంద్రబాబు రిమాండ్ గడువు ఈనెల 19వరకు పొడిగింపు

అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రిమాండ్ గడువును ఏసీబీ కోర్టు పొడిగించింది. ఈ కేసులో చంద్ర బాబు దాఖలు చేసిన బెయిల్ పిటిష న్, సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా పడిం ది. శుక్రవారం మధ్యాహ్నం ఇరు పక్షాల వాదనలు వింటామని ఏసీబీ కోర్టు వెల్లడించింది. ఈ రెండు పిటిషన్లపై వాదనలు సుదీర్ఘంగా కొనసాగాయి. చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్ కుమార్ దూబే, సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న ఏసీబీ కోర్టు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. అయితే చంద్రబాబు రిమాండ్ గడువును మరో 14రోజులు పెంచుతూ ఈనెల 19వ తేదీ వరకు పొడిగించింది.

# సిక్కింలో వరదలు..

## 14 మంది మృతి .. 102 మంది గల్లంతు



గ్యాంగ్‌టక్ : మెరుపు వరదలతో సిక్కిం అతలాకుతలమైంది. ఉత్తర సిక్కింలోని లోనాక్ సరస్సు ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో కుంభవృష్టి కురవడంతో .. లోచెన్ లోయలోని తీస్తా నదికి భారీగా వరదలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు 14 మంది మరణించగా, 102 మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో 23 మంది ఆర్మీ సిబ్బంది కూడా ఉన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఇప్పటి వరకు 26 మంది గాయపడ్డారు. 2,000 మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 11 వంతెనలు కొట్టుకుపోయాయని, 22,000 మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఆర్మీ మరియు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్‌ఎఫ్) నేతృత్వంలో ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతున్నారు. భారత వైమానిక దళం కూడా సిద్ధంగా ఉందని అన్నారు.దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 3,000 మంది పర్యాటకులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో చిక్కుకుపోయినట్లు సిక్కిం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విబి పాఠక్ తెలిపారు. చుంగ్‌థాంగ్‌లోని తీస్తా స్టేజ్ 111 ఆనకట్టలో పనిచేస్తున్న పలువురు కార్మికులు కూడా ఆనకట్ట సొరంగాల్లోనే చిక్కుకుపోయినట్లు పేర్కొన్నారు. ఆకస్మిక వరదలతో తీస్తా నది బేసిన్‌లోని దిక్చు, సింగ్తమ్, రంగ్పో పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు చోట్ల రహదారులు నీటమునిగాయి. పశ్చిమబెంగాల్, సిక్కింను కలిపే 10వ నంబర్ జాతీయ రహదారి చాలా చోట్ల దెబ్బతింది. వందలాది ఇళ్లు నేలమట్టమయ్యాయి. తీస్తా సిక్కిం నుండి బెంగాల్‌కు దిగువకు ప్రవహిస్తున్నందున రాష్ట్ర సరిహద్దు సమీపంలోని ఇళ్లలోకి బురద చేరింది. బెంగాల్ లోని కాలింపాంగ్ జిల్లాలో పలు చెట్లు నేల కూలాయి. నివాసాలు కొట్టుకుపోయాయి.



## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోంది: లోకనాధం

విశాఖపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్రప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు లోకనాథం అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ కూర్మన్నపాలెం ఆర్చ్ వద్ద సీపీఎం భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభకు ముఖ్య అతిథిగా సీపీఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వీ. శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు లోకనాథం, సీఐటీయూయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్. నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు సీతారాం ఏచూరికి రెడ్ సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్ వ్యవహారంలో బీజేపీ ఎంపీ జీవీఎల్ ఓ బ్రోకర్‌లా వ్యవహరిస్తున్నారు. ప్రైవేటీకరణ చేయమన మని మోదీ ప్రకటించాలి. లేకపోతే బీజేపీ సంగతి తెలుస్తామని హెచ్చరించారు. ఏపీలో ఇంత ఘోరం జరుగుతుంటే...చంద్రబాబు, పవన్ మోదీకి భజన చేస్తున్నారని లోకనాథం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వెనుకబడిన తరగతుల గణన నిర్వహించాలి: కాంగ్రెస్



న్యూఢిల్లీ : వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడానికి వెనుకబడిన తరగతుల గణన జరగాలని కాంగ్రెస్ కోరుకుంటోందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గె తెలిపారు. కుల గణన నిర్వహించినట్లైతే వారి స్థితిగతులకు సంబంధించిన కచ్చితమైన వివరాలు తెలుస్తాయని, అప్పుడు వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవడం సులభమవుతుందని చెప్పారు. దేశాన్ని విభజించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ ఆరోపించడాన్ని ఆయన విమర్శించారు. దేశ ప్రజలకు చైతన్యవంతులుగా మారారని, ఇక 2024లో మోడీ ఆటలు సాగవని అన్నారు. రారుఘడ్ జిల్లాలో కొద్‌తరారు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు మహిళా వ్యతిరేక సిద్ధాంతాలను కలిగివున్నాయని విమర్శించారు. మహిళలు, వెనుకబడిన తరగతులు, నిరుపేదల గురించి బిజెపి నిజంగా ఆందోళన చెందుతున్నట్లైతే ఇప్పుడే మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలన్నారు. మహిళలు ముందుకు రావాలని ఆ పార్టీ కోరుకోవడం లేదన్నారు. వెనుకబడిన తరగతుల కుల గణన జరిగితే ఎంతమంది వెనుకబడ్డారు, వారిలో ఎంతమంది అక్షరాస్యులు, ఎంతమంది ఆర్థికంగా వెనుకబడ్డారు వంటి వివరాలు తెలుస్తాయన్నారు. అప్పుడు వారి ప్రయోజనాల కోసం చర్యలు తీసుకోవడానికి వీలు వుంటుందన్నారు. అందుకే నిరుపేదల, వెనుకబడిన వర్గాల గణన జరగాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు.

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువ్వుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

# సర్పంచ్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష





అనుపాలెం ( రాజుపాలెం) పజాపాలన ప్రతి ఇంటిని జల్లెడ పట్టి దీర్ఘకాలిక, వంశపారంపర్య, సీజనల్ వ్యాధులను గుర్తించి., రోగులను పరీక్షించి, రోగ నిర్ధారణ ఇంటి వద్దనే చేసి, ప్రజల కోసం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటుచేసి.. స్పెషలిస్ట్ వైద్యులతో సేవలందిస్తూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. గురువారం రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామాల్లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సభల్లో ఆయన ప్రసంగించారు. ఆయా కార్యక్రమాలు స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేశారు. మంత్రి అంబటి తోపాటు పూర్వ శాసనసభ్యులు ఎర్రం వెంకటేశ్వరరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ.. కుటుంబంలో ఒక వ్యక్తి అనారోగ్యం పాలయితే ఆ కుటుంబం శారీరకంగానూ, మానసికంగానూ, ఆర్థికంగానూ ఇబ్బంది పడుతుందని పేద వర్గాలు మరింతగా కృంగిపోతున్నారని.. దీన్ని గుర్తించిన జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబ ఆరోగ్యంగా ఉండాలన్న దృఢ సంకల్పంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తీసుకొచ్చారన్నారు. వైద్య, సచివాలయ సిబ్బంది ,వాలంటీర్లు మీ గృహాలను సందర్శించి ముందుగా మీ రోగాలను గుర్తించి,, పరీక్షించి అనంతరం ఏర్పాటు చేసిన శిబిరానికి మిమ్మల్ని తరలించి మీ ఆరోగ్యం కుదుటపడే వరకు స్పెషలిస్ట్ వైద్యులు సేవలందిస్తారని ఆయన వివరించారు. వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 104 వాహనాలను గ్రామాల కేటాయించి ప్రజల ఆరోగ్యం పట్ల స్వతహాగా వైద్యుడు కావడంతో ఆయన శ్రద్ధ చూపించారన్నారు. తండ్రి బాటలో తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నడుస్తూమరో రెండు అడుగులు ముందుకు వేసి ప్రతి ఇంటికి వైద్యుడిని పంపించి పరిపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. అనంతరం శిబిరాల వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.. అంగన్వాడీ సిబ్బంది పోషకాహారం పై అవగాహన కల్పించారు.

వైద్యులు రోగులను పరీక్షించి మందులను అందించారు. ఆ కార్యక్రమాల్లో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైద్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు జడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి మండల కన్వీనర్ వేపురి శ్రీను, మర్రి సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ శానికొమ్ము వెంకట సుబ్బమ్మ శ్రీనివాస్ రెడ్డి వార్డ్ నంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న జగనన్న ప్రభుత్వం

**రాష్ట్ర మహిళా, శిశు, విభిన్న ప్రతిభావంతులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉష శ్రీచరణ్**







అమరావతి, ప్రజపాలన : రాష్ట్రంలో వయో వృద్ధుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తున్నదని, వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన వెంటనే వృద్ధాప్య పింఛన్ల పెంపుకు సంబందించిన ఫైలుపైనే తొలి సంతకం చేయడం ఇందుకు నిదర్శనమని రాష్ట్ర మహిళా, శిశు, విభిన్న ప్రతిభావంతులు %డ% వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి కె. వి. ఉష శ్రీచరణ్ పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి వయో వృద్ధుల మండలి తొలి సమావేశం ఆమె అధ్యక్షతన వెలగపూడి ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఐదో బ్లాక్ సమావేశ మందిరంలో గురువారం జరిగింది. అన్ని జిల్లాలకు చెందిన జిల్లా స్థాయి వయో వృద్ధుల మండళ్ల అధ్యక్షులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని వయో వృద్ధులు అందరికీ సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో వైఎస్సార్ పింఛను కానుక క్రింద ప్రతి నెలా రూ.2,750/- వారి గడప వద్దే ఒకటో తేదీ కల్లా అందజేయడం జరుగుచున్నదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఆ పింఛను సొమ్మును వచ్చే ఏడాది జనవరి నుండి రూ.3,000/- లకు పెంచనున్నట్లు ఆమె తెలిపారు. తీవ్రమైన కిడ్నీ వ్యాధులతో పాటు, సికిల్ సెల్ అనీమియా, తలసేమియా తదితర వ్యాధులతో బాధపడేవారికి ప్రతి నెలా రూ.10 వేలు మరియు కిడ్నీ, లివర్, గుండె, పక్షవాతం, బోధకాలు తదితర వ్యాధులతో బాధపడే వారికి ప్రతి నెలా రూ.5 వేల పింఛను అందజేయడం జరుగుచున్నదన్నారు. అదే విధంగా డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద దాదాపు 3 వేల వ్యాధులకు పైబడి ఏడాదికి రూ.5 లక్షల వరకూ ఉచిత కార్పొరేట్ వైద్యసేవలు అందించడమే కాకుండా, ప్రస్తుతం జగనన్న ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత స్థాయిలో నిర్వహిస్తూ వయో వృద్ధులకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు, వైద్య సేలను అందజేయడం జరుగుచున్నదని ఆమె తెలిపారు. ఆర్.టి.సి బస్సుల్లో ప్రయాణించే వయోవృద్దులకు రవాణా చార్జీల్లో 25 శాతం రాయితీని కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో మొత్తం 71 వృద్ధాశ్రమాలతో పాటు మరో 118 వృద్ధాశ్రమాలు పలు సొసైటీలు, ప్రైవేటు సంస్థలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అయితే రాష్ట్రంలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు మరియు ఎన్.టి.ఆర్. జిల్లాలు మినహా అన్ని జిల్లాల్లో ప్రభుత్వ ఆర్థిక సహాయంతో వృద్ధాశ్రమాలను నిర్వహించడం జరుగుచున్నదని, ఆ ఐదు జిల్లాల్లో కూడా ప్రభుత్వ పరంగా వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేసే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానన్నారు.

ఈ సమావేశ ప్రారంభంలో రాష్ట్ర మహిళా, శిశు, విభిన్న ప్రతిభావంతులు %డ% వయో వృద్ధుల సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి. జయలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఏడాది అక్టోబరు 1న ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుచున్నదని, ఆ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నేడు రాష్ట్ర స్థాయి వయో వృద్ధుల మండలి తొలి సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర మహిళా, శిశు, విభిన్న ప్రతిభావంతులు %డ% వయో వృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు బి.రవిప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర చట్టాలకు అనుగుణంగా తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమం మరియు నిర్వహణకు సంబందించి ఈ ఏడాది మే మాసంలో 'రాష్ట్ర స్థాయిలో వయోవృద్దుల రాష్ట్ర మండలితో పాటు అన్ని జిల్లాల్లో కూడా మండళ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలు జిల్లాలకు చెందిన జిల్లా స్థాయి వయో వృద్దుల మండళ్ల అధ్యక్షులు మాట్లాడుతూ ఈ చట్టం అమల్లో క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువస్తూ వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర స్థాయి వయో వృద్దుల మండలిలో సభ్యులైన వైద్య, ఆరోగ్యం, హెూమ్, ఫైనాన్సు, లా, పంచాయితీ రాజ్, రెవిన్యూ, రవాణ, రోడ్లు %డ% భవనాల శాఖకు చెందిన సెక్రటరీ స్థాయి అధికారులు పాల్గొని ఆయా శాఖల పరంగా వయో వృద్దులకు అందజేస్తున్న పథకాలను, కార్యక్రమాలను జిల్లా స్థాయి వయో వృద్దుల మండళ్ల అధ్యక్షులకు వివరించారు.

## ప్రైవేట్ ఐ టి ఐ యాజమాన్యం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి:5 అక్టోబర్ 2023 విజయవాడ ఆటోనగర్ లోని శ్రీ సాయిబాబా కళ్యాణ మండపం నందు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రైవేట్ ఐటిఐ మేనేజ్మెంట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ సమావేశము నందు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ప్రైవేట్ ఐ టి ఐ యాజమాన్యం వారు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొనుట జరిగినది. రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్ వి జి . శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా డి. దామోదర చౌదరి ట్రెజరర్ గా కె.శ్రీనివాసరావు హానర్ బుల్ ప్రెసిడెంట్ గా బసవ వీర వెంకట సత్యరామ కృష్ణారావు,వి. కృష్ణమ నాయుడు,నాదెళ్ల వెంకటరత్నం, అసోసియేట్ ప్రెసిడెంట్ గా పవన్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ గా వై బి. ప్రసన్నకుమార్, ఎ.మోహన రెడ్డి ఎ.వైకుంఠ రెడ్డి,జి.లోకేష్ బాబు ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్. ఓబులేష్,జాయింట్ సెక్రటరీలుగా సి హెచ్. అర్జునరావు యు.రమేష్ కుమార్ ,సత్తార్,రెడ్డి నారాయణరావు లను ఎన్నుకొనుట జరిగినది. ఈ సమావేశంలో ప్రైవేటు ఐటీల సమస్యల గురించి మరియు ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం గురించి ఐటిఐ శిక్షణను మెరుగుపరచుట గురించి చర్చించి నిర్ణయం తీసుకొనుట జరిగినది.

## బాబుకు మద్దతుగా ఎన్ఆర్ఐ టిడిపి అభిమానులు



ప్రజాపాలన,(ఎస్ఆర్ పురం-ప్రతినిధి):చంద్రబాబు కోహినూరు వజ్రం లాంటివాడు అని నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మద్దతుగా దుబాయ్ దేశంలో బాబుతో మేము అనే కార్యక్రమంలో ఎన్నారై లతో ఇంచార్జ్ డాక్టర్ థామస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఒక మచ్చలేని నాయకుడు ఇండియాలోని మంచి పేరు ప్రతిష్టలు పొంది మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు. అలాంటి వ్యక్తిని అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారు ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అక్రమ కేసులు అక్రమ దౌర్జన్యాలు ఎక్కువ కాలం సాగదని తెలిపారు చంద్రబాబు నాయుడు కోహినూరు వజ్రం లాంటివాడు. కోహినూరు వజ్రాన్ని ఎలా కాపాడుకుంటారో మనము చంద్రబాబు నాయుడుని అలా కాపాడుకోవాలని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఒక విజయం తెలిసిన వ్యక్తి గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాదును ఒక కాలిఫోర్నియా దేశంలో తయారు చేశాడు. అలా మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాడు వచ్చేది టిడిపి ప్రభుత్వం మనీ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఓ మండలం మెదవాడ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ దామోదర్ నాయుడు ,రాజా బాబు నాయుడు ,మునస్వామి నాయుడు , తులసి విశ్వేశ్వరరావు వాసు రెడ్డి అప్పారావు ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## "తెలుగు మీడియం హైస్కూల్" అక్టోబర్ 8న సీరియల్ "జాబిల్లి కోసం ఆకాశమల్లే" అక్టోబర్ 9న ప్రారంభం!

గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి అక్టోబరు 4: జీ తెలుగులో ఇదివరకెన్నడూ లేని విధంగా సరికొత్త కాన్సెప్ట్ టెలివిజన్ రంగంలో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టబోతోంది. తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాలను బోధిస్తూనే కడుపుబ్బా నవ్వించేందుకు 'తెలుగు మీడియం ఇస్కూల్' అనే విభిన్నమైన నాన్ ఫిక్షన్ షోతో మీ ముందుకు రాబోతోంది. అంతేకాదు, పుట్టుకతోనే కష్టాల పాలైన ఓ యువరాణి కథతో జాబిల్లికోసం ఆకాశమల్లె అనే సరికొత్త సీరియల్ని కూడా అందిస్తోంది. బాలీవుడ్ బ్యూటీ సన్నీ లియోన్ ముఖ్య అతిథిగా ప్రారంభం కానున్న తెలుగు మీడియం ఇస్కూల్ అక్టోబర్ 8 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, అదేవిధంగా జాబిల్లి కోసం ఆకాశమల్లె అక్టోబర్ 9 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటలకు, మీ జీ తెలుగులో పారంభం కానున్నది.తెలుగు మీడియం ఇస్కూల్ షో ఒక వినూత్నమైన కాన్సెప్ట్ రాబోతోంది. ఆసక్తికర కథాంశంతో అద్భుతమైన నటీనటులతో రానున్న జాబిల్లి కోసం ఆకాశమల్లె సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.

## పక్షవాత లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు: డాక్టర్ శరత్ చంద్ర



చీరాల, అక్టోబర్ 05, ప్రజాపాలన : హార్ట్ స్ట్రోక్,బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలను, ప్రతి ఒక్కరు మొదటిదశలో గుర్తించాలని,తలనొప్పి, ఫిట్స్ కు అత్యధిక వైద్యం అందుబాటులో ఉందని, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ శరత్ చంద్ర వివరించారు. చంద్ర న్యూరో కేర్ సెంటర్ గుంటూరు వారి ఆధ్వర్యంలో, రేపల్లెలో నయాగరా ఫంక్షన్ హాల్ నందు, గ్రామీణ ప్రాథమిక వైద్యులకు, న్యూరాలజీ, గుండె జబ్బులకు సంబంధించిన వ్యాధులపై, రేపల్లె పి.యం.పి,అసోసియేషన్ రాఘవ అధ్యక్షతన, అవగాహనాసదస్సును ఏర్పాటు చేశారు.ముఖ్యఅతిథులుగా ప్రముఖ కార్డియా లజీస్ట్ డాక్టర్ శివాజీ, చీరాల శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు, రవిచంద్ర పాల్గొన్నారు.పక్షవాత లక్ష ణాలను మొదటి దశలో గుర్తిస్తే, పక్షవాతం వలన వచ్చు సైడ్ ఎఫెక్ట్స్ నుండి కోలుకొని, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని, ఫిట్స్ పై ఉన్న మూఢ నమ్మకాలను తొలగించాలని , ఫిట్స్ వచ్చినప్పుడు చేతిలో తాళం పెట్టడంవల్ల, ఎటువంటి ఉపయోగం ఉండదని డాక్టర్ శరత్ చంద్ర తెలిపారు.కార్యక్రమంలో రేపల్లె ప్రాథమిక వైద్యుల సంఘం అధ్యక్షులు రాఘవ, ఏడుకొండలు, గోపీనాథ్, కళ్యాణ్, బ్రహ్మం, స్వాతి, నాగమణి, రేపల్లె నియోజకవర్గ ప్రాథమిక వైద్యులు పాల్గొన్నారు.

## ఎ సి ఎఫ్ ఆధ్వర్యంలో భారతరాజ్యాంగం, పూలే - అంబేద్కర్ - పెరియర్ ఆలోచనలు అనే అంశంపై పరీక్ష...



గుంటూరు (ప్రజాపాలన ప్రతినిధి):గుంటూరు ఎ.సి. కళాశాలలో కుల నిర్మూలన కలయిక సంస్థ(ఎ సి ఎఫ్ )ఆధ్వర్యంలో భారతరాజ్యాంగం, పూలె - అంబేద్కర్ - పెరియార్ ఆలోచనలు అనే అంశంపై జరిగిన పరీక్ష విజయవంతంగా ముగిసింది. ఈ పరీక్ష ప్రారంభానికి ముందు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎ సి కాలేజీ ప్రిన్సిపల్ మోజెస్, రిటైర్ట్ డి ఎస్ పి రవికుమార్ ,డిప్యూటీ కలెక్టర్ మురళి, రిటైర్ట్ ఐ ఆర్ ఎస్ రాజేశ్వరరావు , తహశీల్దార్ శ్రీకాంత్ కేదరనాద్ , వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు ఎ సి ఎఫ్ సంస్థ నిర్వహిస్తున్న ఈ పరీక్ష స్పందనను,ప్రజలలో రాజ్యాంగం పై అవగాహన పెంచడానికి ఎ.సి.ఫ్ బృందం చేస్తున్న కృషిని ప్రశంసించారు.ఎ.సి .ఎఫ్ సంస్థ అధ్యక్షులు దర్శి రజని మాట్లాడుతూ 700 మంది పైగా ఈ పరీక్షకు హాజరయ్యారని, భారత రాజ్యాంగాన్ని ప్రజలలోకి తీసుకెళ్ళడమే ఈ సంస్థ ప్రథమ ధ్యేయం అని వెల్లడించారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ దేవరాజ్ మాట్లాడుతూ కుల నిర్మూలన అనగాసమానత్వం సాధించటమే అని, ఆర్థికంగా, రాజయంగా, సామాజికంగా రాజ్యాంగబద్ధంగా సమానత్వాన్ని సాధించుట ద్వారానే సాధ్యమని ప్రపంచమార్గదర్శి డా.బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారన్నారు, అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజల లోనికితీసుకు వెళ్ళటమే లక్ష్యంగా యువత ఒక ఉద్యమంలా పనిచేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## నిరుపేద కిడ్నీ బాధితునికి రోటరీ ఆర్థిక చేయూత




చీరాల, అక్టోబర్ 05, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, నిరంతరం చేప డుతున్న సేవా కార్యక్రమాలలో భాగంగా, రోటరీ సామాజిక భవనం నందు, చీరాలమండలం రామకృష్ణాపురం నివాసి పరమటూరి వెంకటేశ్వరరావు అనే నిరుపేద కుటుంబానికి, చెందిన కిడ్నీ బాధితునికి, రోటరీ క్లబ్ సభ్యుల ఆర్థిక సహకారంతో రూ.15వేలు ఆర్థిక చేయూతను అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు, కోశాధికారి పోలుదాసు రామకృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ డి.వి.సురేష్, పి.వి.తులసీ రామ్, జి.వై.ప్రసాద్, గుర్రం రాఘవరావు, మువ్వల వెంకట రమణారావు, యం.వి.రామారావు, కిరణ్ కుమార్, శంకరరెడ్డి, లక్ష్మీ ప్రతాప్, బాల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సురేష్, యజ్ఞ నారాయణ, రోటరీ క్లబ్ సభ్యులు, కిడ్నీ బాధితుడు పాల్గొన్నారు.

## అబ్బూరులో కొనసాగిన గడపగడపకు మన ప్రభుత్వం



సత్తెనపల్లి రూరల్ ప్రజాపాలన ప్రతినిధి: రాజకీయాలకతీతంగా, నాయకులు విభేదాలను విస్మరించి గ్రామ అభివృద్ధికి ఐక్యంగా సమిష్టి కృషి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు సూచించారు. గురువారం మండలంలోని అబ్బూరు గ్రామములో రెండవ రోజు కొనసాగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి అందించారు . ఆయనతోపాటు పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి ,స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ గత పాలనకు ఈ ప్రభుత్వ పాలనకు బేరీజు వేసుకొని పారదర్శకమైన సంక్షేమాభివృద్ధి అందించిన జగన్మోహన్ రెడ్డికి మీరు అండగా ఉండాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం సంచలనాత్మకమైన నిర్ణయం అన్నారు. గత చరిత్రలో అధికారం లో ఉండగా ఏ శాసనసభ్యులు ఈ స్థాయిలో ఇంటింటికి తిరగలేదని గుర్తు చేశారు. గత నాలుగేళ్లుగా అందిస్తున్న ఆదర్శవంతమైన పరిపాలన స్ఫూర్తితోనే ధైర్యంగా మీ వద్దకు వచ్చామన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి లబ్ది జరిగిందని మీకు న్యాయం జరిగిందని విశ్వసిస్తేనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ గెలిపించాలని కోరారు.పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఏడాది కాలములో ప్రతినెల ఏదో ఒక ప్రభుత్వ లబ్ది ,ప్రతి కుటుంబానికి అందుతుందన్నారు. తద్వారా ప్రజలలో ఆత్మస్థైర్యం, జీవన ప్రమాణం మెరుగుపడిందని వివరించారు. కార్యక్రమంలో రూరల్ మండలం అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, సర్పంచ్ గొలదారి అన్నపూర్ణమ్మ,, ఎంపీటీసీ మానుకొండ అలేఖ్య ,పలు శాఖల అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారు

## ప్రతి కుటుంబానికి జగనన్న ఆరోగ్య సురక్షిత లక్ష్యం



ప్రజా పాలన న్యూస్ .చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం మాంబేడు సచివాలయ పరిధిలోని ఆర్కేఎం పురం హైస్కూల్లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ నాగరాణి మాట్లాడుతూ విచ్చేసినటువంటి వృద్ధులకు గ్రామ ప్రజలకు మన జగనన్న పెట్టిన ఆరోగ్య సురక్షిత ఎంతోమంది పేద ప్రజలకు ఈ కార్యక్రమాని పేద ప్రజలందరూ ఉచిత వైద్యం కంటి అద్దాలు లబ్ధి పొందుతున్నారు ఇటువంటి ముఖ్యమంత్రి మళ్లీ రావాలని కోరుకుంటున్నాను. ఆదేవిధంగా మాజీ జడ్పిటిసి సభ్యులు రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు డిగ్రీ కళాశాల చైర్మన్ బండి గోవర్ధన్ రెడ్డి. మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారాలు ఎంతో రుచిగా ఉందని అంగనవాడి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. మన జననం వచ్చిన తర్వాత ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో మంచి వసతి మంచి భోజనం ఆహార పదార్థాలు అందిస్తున్నారని ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి అతిధులు జడ్పిటిసి సభ్యులు సుకుమార్, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ సురేఖ ,సర్పంచ్ కవిత, ఎక్స్ ఎంపీటీసీ రోసి రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు వెంకటాచలం, గ్రామ సచివాలయం సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు నర్సులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజారోగ్యానికి రక్ష

### గాదంకి లో హెల్త్ క్యాంప్ ను సందర్శించిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి జిల్లా, పాకాల మండలం, అక్టోబర్ 05 (ప్రజాపాలన న్యూస్): వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం పాకాల మండలం గాదంకి జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్ ను చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా తాను కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన ప్రజల కోసం రెండు నెలల క్రితమే వైద్య పరీక్షలకు ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు. చంద్రగిరి స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం వైద్య ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజారోగ్యానికి రక్షణగా నిలుస్తోందన్నారు.. హెల్త్ క్యాంప్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తుండటంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రత్యేకించి బీపీ, షుగర్, గుండె తదితర వైద్య పరీక్షలు చేపడుతున్నామన్నారు. స్వగ్రామంలో కార్పొరేట్ వైద్యం అందుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ వెంకట రమణా రెడ్డి హెల్త్ క్యాంప్ ను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. వైద్య సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు.

# అభివృద్ధి, సంక్షేమాలకు కొత్త అర్థం చెప్పిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహనరెడ్డి




అమలాపురం, అక్టోబర్.5 : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహనరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర రూపురేఖల్ని మార్చి, అభివృద్ధి, సంక్షేమాలకు కొత్త అర్థం చెప్పేలా కొనసాగుతుందని సి.ఆర్. మీడియా అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. అమలాపురం డి.సి.సి.బ్యాంకు హాలు లో గురువారం జరిగిన "సుపరిపాలన దిశగా ఆంధ్ర ప్రదేశ్ " సదస్సులో ఆయన ప్రసంగించారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ప్రజల హృదయాల్లో ముఖ్యమంత్రి శాశ్వత స్థానం సంపాదించుకోవడం ప్రతి పక్ష నేతలకు మింగుడు పడడం లేదని కొమ్మినేని అన్నారు. దేశంలోనే ఇన్ని పాలన సంస్కరణలు తెచ్చిన ముఖ్యమంత్రి మరొకరు లేరని ఆయన అన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ల వ్యవస్థ అన్ని పౌరసేవలు ప్రజల ముంగిటకు చేర్చడం జరిగిందన్నారు. "రైతు భరోసా కేంద్రాల" ద్వారా విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు రైతులకు వారి గ్రామంలోనే అందచేస్తున్న విషయం చూస్తున్నామన్నారు. వీటికోసం రైతులు తమ తమ గ్రామాల నుంచి వేరే ప్రాంతాలకు వెళ్ళి ఆఫీసుల ముందు క్యూలలో మగ్గి పోవడం నుంచి రైతు సోదరులకు గొప్ప ఉపశమనం దొరికిందన్నారు. రోగులకోసం డాక్టర్లు ఇంటింటికీ రావడం గతంలో కనీవిని యెరగమన్నారు. అసౌకర్యాలకు నిలయంగా గతంలో వున్న విద్యాలయాలు జగన్ మోహన రెడ్డి పరిపాలనలో ఆకర్షణీయంగా మారిన సంగతిని అందరం చూస్తునే వున్నామని అన్నారు. సుపరిపాలనకు ఇవన్నీ ఉదాహరణగా నిలుస్తాయన్నారు. ఇవన్నీ చూస్తున్న ప్రజలు ఎవరికి వారు విశ్లేషించుకుని, నిర్ధారించుకోవాలని ఆయన సూచించారు.గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు, ఒక వర్గం పత్రికలు వేధిస్తున్నాయన్నారు. కేసులు ఎక్కువగా నమోదైన కార్యకర్తలకు పదవులు ఇస్తామన్న ప్రకటనలు ఇవ్వగలిగిన నేతలు మన మధ్య వుండడం దురదృష్ట మన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అని, వీటిని ప్రజలు తెలుసుకోవాలన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్, నెల్లూరు లో రామాయపట్నం పోర్టు, మచిలీపట్నం లో పోర్టు లతోపాటు 10 ఫిషింగ్ హార్బర్లు, శ్రీకాకుళం జిల్లా లో ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధి గ్రస్తులకు హాస్పిటల్, ఆ వ్యాధి శాశ్వత నివారణకు 140 కి.మీ. నుంచి పైపులైన్ల ద్వారా త్రాగు నీరు అందించే యేర్పాట్లు ప్రభుత్వం చేస్తుందని ఆయన వివరించారు. మోసపూరితంగా ప్రకటనలు చేస్తోన్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలన్నారు. డి.సి.సి.బి. ఛైర్మన్ ఆకుల శ్రీరాములు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి పరిపాలన లో రాష్టం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోంన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు మణి, కొవ్వూరి త్రినాథ రెడ్డి, కొట్టు విశాల్, ఉప్పలగుప్తం జడ్.పి.టి. సి సభ్యులు సంపదరావు, అవర్ స్టేట్, అవర్ లీడర్ వైఎస్ఆర్ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు జి. శాంతమూర్తి తదితర్లు పాల్గొన్నారు

## స్వతంత్ర మీడియా"న్యూస్ క్లిక్" పై బిజెపి సర్కార్ ఫాసిస్ట్ దాడిని ఖండించండి

### సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : అక్టోబరు 3న స్వతంత్ర మీడియా పోర్టల్ అయిన "న్యూస్‌క్లిక్ "ఎడిటర్‌లను, జర్నలిస్టులను, సిబ్బందిని పోలీసులు దాడి చేసి అనేక మందిని ఉపా కేసు కింద అరెస్ట్ చేశారు. ఈ ఆరెస్టులను సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది అని ప్రధాన కార్యదర్శి చంద్రన్న అన్నారు. ఆయన మాట్లాడుతూ అరెస్ట్ చేసిన వారందరిని వెంటనే విడుదల చేయాలని, వారి పై అక్రమంగా మోపిన ఉపా కేసును వెంటనే ఉపసంహారించాలని డిమాండ్ చేశారు. తమతో విభేదించే, భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే వారిని,నిజం మాట్లాడే ప్రతి గొంతును నలిపివేయడమే మోదీ-బీజేపీ పాలనలో ఓ విధానంగా కొనసాగుతోంది అని అన్నారు.పౌరహక్కుల కార్యకర్తలు, న్యాయవాదులు, రచయితలు, జర్నలిస్టులతో సహా దేశంలోని ప్రజాస్వామ్య వాదులను బెదిరించి, వేధించడానికి మోడీ ప్రభుత్వం ఉపా కేసు కింద జైలులో పెట్టడానికి, అణచివేయడానికి ప్రయత్నిస్తున్నదనీ పార్లమెంట్‌లో న్యూస్‌క్లిక్ కు వ్యతిరేకంగా ప్రభుత్వం, దానిలోని బిజెపి ఎంపీల కనుసన్నల్లోనే ఈ దాడులు జరిగాయన్నారు.న్యూస్‌క్లిక్ వంటి స్వతంత్ర మీడియా ప్లాట్‌ఫారమ్‌లు చారిత్రాత్మకమైన రైతుల ఉద్యమం, షాహీన్‌బాగ్ ఉద్యమం తో పాటు కార్మికవర్గ సమ్మెలతో సహా ప్రజా ఉద్యమాలను, పోరాటాలను కవర్ చేయడంలో ఈ సంస్థలు ముందంజలో ఉన్నాయి, ఈ సమయంలో గోడీ మీడియా కార్పొరేట్ల మరియు ప్రభుత్వాల అనుకూల రాగం పాడింది. దేశవ్యాప్తంగా బీజేపీ పాలనపై అసంతృప్తులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో, మీడియా సంస్థలపై ఇలాంటి దాడులు సాగించడం నిజాన్ని, ప్రజల గొంతులను అణిచివేసే ప్రయత్నమే అన్నారు.జర్నలిస్టులు, మీడియా సంస్థలపై ఇంత పెద్దఎత్తున దాడి జరగడం మన దేశ చరిత్రలో ఎక్కడా జరగలేదు. మోడీ-బిజెపి పాలన వలస కాలం లో లాగా మీడియా, ప్రజాస్వామ్య గొంతులను బెదిరించడం వంటి క్రూరమైన ఉగ్రవాద నిరోధక చట్టాల ను ప్రయోగిస్తున్నది అన్నారు.


నేడు, ప్రజాస్వామ్యానికి మూలాధారమైన స్వేచ్ఛా మరియు స్వతంత్ర పత్రికా వ్యవస్థను నాశనం చేయడానికి మోడీ సర్కార్ అన్ని నిరంకుశ ప్రయత్నాలకు ఒడిగడుతున్నది. ప్రధాన స్రవంతి మీడియాను, ముఖ్యంగా టెలివిజన్ ఛానెల్‌లను కూడా నియంత్రిస్తున్నది. కార్పొరేట్ మీడియా పూర్తి మద్దతుతో, మోడీ ప్రభుత్వం మరియు ఆర్ఎస్ఎస్ మీడియా స్వరూప, స్వభావాన్ని మార్చగలిగాయి. ఆ మేరకు నేడు, ద్వేషపూరిత, నకిలీ వార్తల వ్యాపారులు, జర్నలిస్టుల వలె ముసుగు వేసేవారికి మోడీ పాలనలో స్వేచ్ఛ, ప్రోత్సాహం లభిస్తోంది. అదే సమయంలో జర్నలిస్టులు ప్రణాళికా బద్ధమైన హింసను,హత్యలను కూడా ఎదుర్కొంటున్నారు. న్యూస్క్లిక్ పాత్రికేయులకు, సిబ్బందికి సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నది.పత్రికా స్వేచ్ఛ పై కొనసాగుతున్న దాడుల ను దేశంలోని ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతి వ్యక్తి , ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు. బ్రాహ్మనియ హిందుత్వ ఫాసిస్ట్ పాలనలో సాగుతున్న ఈ దాడులపై సంఘటిత ప్రజాస్వామిక, హక్కుల ఉద్యమం ముందుకు రావాలని ఆకాంక్షించారు.

## ఇరగలమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ తరపున ఉచితంగా లాప్ టాప్ పంపిణీ



సమాజం పట్ల సేవా దృక్పథంతో మెలగాలి ఎన్నారై ధనంజయ రెడ్డి

ప్రజాపాలన ,(ఎస్ఆర్ పురం- ప్రతినిధి):ఎస్ఆర్ పురం మండలం ములూరు గ్రామంలో శ్రీ ఇరుగాలమ్మ తల్లి దేవాలయంలో వెలసిన అమ్మవారిని భక్తితో కోరిక కోరితే కొంగుబంగారం ఇచ్చే వరాల తల్లి ఇరగాలమ్మ తల్లి అని భక్తుల నమ్మకం.ఈ ఇరగాలమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ములూరు గ్రామానికి చెందిన ఎన్నారై కామసాని ధనంజయ రెడ్డి ఆర్థిక సహాయంతో బీటెక్ చదువుతున్న ప్రీతి అనే పేదవిద్యార్థికి సుమారు 70 వేల రూపాయలు విలువ చేసే లాప్ టాప్ ను ఉచితంగా అందించారు. గతంలో ములూరు ఎస్టీ కాలనీ గ్రామంలో ఉన్న ఎస్టి విద్యార్థులు సుమారు ఐదు కిలోమీటర్లు వెళ్లి ఎస్ఆర్ పురం హైస్కూల్లో చదువుకునే వారు వారికి సరైన బస్సు సౌకర్యం లేక విద్యార్థుల నడుచుకుంటూ వెళ్ళుతూఉండేవారు. విద్యార్థి బాధలను చూసి ఎస్టీ కాలనీకి చెందిన 10 మందికి విద్యార్థులకు ఉచితంగా సైకిల్ పంపిణీ చేశారు. ఎన్ఆర్ఐ ధనుంజయ రెడ్డి సహకారంతో ములూరు గ్రామం నుండి పదిమంది విద్యార్థులు అమెరికాలో ఉన్నత విద్య ఎంఎస్ అభ్యసిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్నారై ధనంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజంలో సేవా దృక్పథంతో మెలగాలని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే వారి జీవితం ఓ కొత్త బంగారులోకం లా ఉంటుందని ఎన్ఆర్ఐ ధనుంజయ రెడ్డి తెలిపారు. పేద విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, ఎన్ఆర్ఐ ధనుంజయ రెడ్డి తమ్ముడు సురేంద్రరెడ్డి, నోమేష్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి,ఇరగమరెడ్డి, ద్రాక్షాయని, వనజ పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**శుక్రవారం 06,అక్టోబరు 2023**

## భవిష్యనిధి, బీమా మొత్తాలు ఏమయ్యాయి?

రాష్ట్రంలో మూడు లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులున్నారు. వీరిలో సెప్టెంబర్ 2004కి ముందు నియామకమైన వారు 1.5 లక్షల మంది. వీరికి పాత పెన్షన్ విధానం వర్తిస్తుంది. వీరు సాధారణ భవిష్యనిధి (జిపిఎఫ్) అకౌంట్ కలిగి ఉంటారు. వీరి నెలసరి వేతనం నుంచి 6శాతం మినహాయించాల్సి ఉంటుంది, కాని ఆదాయపు పన్ను పరిధి నుంచి మినహాయింపు పొందడానికి చాలామంది ఉద్యోగులు 6శాతం కంటే ఎక్కువ మొత్తంలో జమ చేసుకుంటారు. ఉద్యోగికి అత్యవసరమైనప్పుడు పిల్లల చదువులకు, పెళ్ళిళ్ళకు, ఇంటి స్థలం కొనుగోలుకు, గృహ నిర్మాణానికి అప్పుగా గాని, లేదా కొంత మొత్తాన్ని గాని ఉపసంహరించుకొనే అవకాశం ఉంది. లేదా పదవీ విరమణ తరువాత పూర్తి మొత్తాన్ని తిరిగి పొందుతారు. ఉద్యోగులకు మంజూరయిన అప్పు, లేదా విరమణ మొత్తాలు, ఉద్యోగ విరమణ తరువాత వచ్చే సొమ్ము రాష్ట్ర ఆర్థిక శాఖ (ఈ-కుబేర్)కు వస్తుంది. ఆ మొత్తాలు ప్రభుత్వం విడుదల చేయడం లేదు. దీనివల్ల వేలాదిమంది ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిపిఎఫ్ ఉద్యోగులందరూ 20 నుంచి 35 సంవత్సరాల సర్వీసు కలిగి ఉంటారు. 1.5 లక్షల మంది జిపిఎఫ్ ఉద్యోగుల ఒక్కొక్కరి ఖాతాలో సరాసరిగా 10లక్షల రూపాయలకు పైగానే జమ అయి ఉంటాయి. అంటే 15 వేల కోట్లకు పైగా జిపిఎఫ్ నిధులు ఉద్యోగుల ఖాతాల్లో ప్రత్యేక హెడ్ మీద జమ చేయబడతాయి. వీటికి ప్రతి సంవత్సరం వడ్డీ రేట్ల హెచ్చుతగ్గులను బట్టి వడ్డీ చెల్లించి వారి వారి ఖాతాలకు జమచేయాలి. కాని గత 2, 3 ఏళ్లుగా ప్రభుత్వం వడ్డీ చెల్లించడం లేదు. 2004 సెప్టెంబర్ తరువాత నియామకమైన ఉద్యోగులు 1.5 లక్షల మంది ఉన్నారు. వీరికి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) వర్తిస్తుంది. వీరికి పెన్షన్ చెల్లించడానికి వారి వేతనం నుంచి 10శాతం మినహాయించి, మరో 10శాతం రాష్ట్ర ప్రభుత్వం కలిపి వారి ఖాతాలో జమ చేస్తుంది. జూనియర్, సీనియర్ ఉద్యోగుల సరాసరి తీసుకొంటే నెలకు రూ. 4వేల వరకు మినహాయిస్తారు. ప్రభుత్వం కూడా మరో 4 వేలు కలిపి రూ. 8వేలు ఉద్యోగి ఖాతాలో జమ చేయాలి. ఈ లెక్కన 1.5 లక్షల మందికి 8 వేల చొప్పున నెలకు రూ. 120 కోట్లు, సంవత్సరానికి సుమారుగా రూ. 1440 కోట్లు ప్రభుత్వం, ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలి. గత సంవత్సర కాలంగా ఇది జరగడం లేదు. ఓపీఎస్, సీపీఎస్ ఉద్యోగులందరికీ ప్రభుత్వ ఇన్సూరెన్స్ (టిఎస్‌జిఎల్ఐ) మినహాయిస్తారు. ఇది ఉద్యోగుల వేతన శ్లాబులననుసరించి జరుగుతుంది. ఉద్యోగుల ఒక్కొక్కరి ఖాతాల్లో సరాసరిగా రూ. 3 లక్షలపైన జమ అయి ఉంటాయి. ఈ జిఎస్ఎల్ఐ ఖాతా నుంచి కూడా ఉద్యోగి అత్యవసరాలకు అప్పు తీసుకోవచ్చు. కాని గత సంవత్సరకాలంగా లోన్ మొత్తాలు, ఉద్యోగ విరమణ పొందిన వారి ఫైనల్ చెల్లింపులు ఈ-కుబేర్‌లో నిలిచిపోయాయి. ఈ మూడు లక్షల ఉద్యోగుల జిఎస్ఎల్ఐ ఖాతాల్లో రూ. 3 లక్షల చొప్పున సుమారు 9 వేల కోట్లు నిల్వ ఉంటాయి. జిపిఎఫ్ రూ. 15 వేల కోట్లు, సిపిఎస్‌లో జమ చేయాల్సిన రూ. 1500 కోట్లు, జిఎస్ఎల్ఐ మొత్తం రూ. 9 వేల కోట్లు అన్నీ కలిపి సుమారుగా రూ. 25 వేల కోట్ల రూపాయలు ఉద్యోగుల జీతాల నుంచి మినహాయించిన నిధులు ఆయా పద్దుల్లో ఉన్నాయా, లేవా? అనే సందేహం ఉద్యోగులకు కలుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తన ఆర్థిక అవసరాలను సర్దుబాటు చేసుకోవడానికి ఈ మొత్తాలను వాడుకోవడం వల్లనే ఉద్యోగులకు సకాలంలో చెల్లించలేకపోతున్నది. ఈ నిధులపై ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేయాలి. ఉద్యోగులు పొదుపు చేసుకొన్న డబ్బుల పరిస్థితి ఇలా ఉంటే ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగోలేక జూల్కె 2018 నుంచి వర్తింపజేయాల్సిన పీఆర్‌సీని 33 నెలలు ఆలస్యంగా అమలు చేసి, బకాయిలను ఇప్పటివరకు చెల్లించడం లేదు. అలాగే ఆరు నెలలకు ఒకసారి పెరిగే డీఏను ఆలస్యంగా 17 నెలల తరువాత ప్రకటిస్తూ కూడా బకాయిలు దీర్ఘకాలం పాటు విడతల వారీగా చెల్లిస్తున్నారు. మార్చి 2021కి ముందు పదవీ విరమణ చేసిన కొందరికి గ్రాట్యూటీ, కమ్యుటేషన్, సరెండర్ సెలవుల మొత్తాలను చెల్లించలేదు. రెండేళ్లకు పూర్వం హెల్త్‌కార్డులపై కొన్ని ఆస్పత్రులు చికిత్సలు చేసేవి, ప్రభుత్వం వాటికి తిరిగి చెల్లించనందున అవి చికిత్సలు నిలిపివేసాయి. ఉద్యోగులు తొలుత సొమ్ము చెల్లించి రీయింబర్స్‌మెంట్‌కు దరఖాస్తు చేసుకొంటే సంవత్సరం తరువాత బిల్లు మొత్తంలో 40శాతం మించి మంజూరు కావడం లేదు. అది కూడా ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉంటున్నాయి. దీనికి కారణం ప్రభుత్వం ఆర్థికంగా దివాళా తీయడమే. మార్చి 2021 నుంచి ఉద్యోగ విరమణ వయో పరిమితి మూడేళ్లు పెంచడం వల్ల గత మూడేళ్లుగా ఉద్యోగుల పదవీ విరమణలు జరగడం లేదు. మార్చి 2024 నుంచి ఉద్యోగ విరమణలు తిరిగి ప్రారంభమవుతాయి. ప్రతి నెల 2 వేల మందికి పైగా పదవీ విరమణ చేస్తారు. వీరికి పెన్షన్ చెల్లింపునకు ఒక్కో ఉద్యోగికి దాదాపు రూ. 50లక్షలు, జీపీఎఫ్, జిఎస్ఎల్ఐకి 25 లక్షల చొప్పున నెలకు రూ. 1500 కోట్లకు పైగా అవసరమవుతుంది. ఈ చెల్లింపులు చేయలేక ప్రభుత్వం ఓపీఎస్ ఉద్యోగులు కూడా సీపీఎస్ ఉద్యోగులే అంటే పరిస్థితి ఏమిటి? అందుకే ఉద్యోగులందరూ ఒక్కటై సమస్యల సాధనకు పోరాడాలి. అందుకు ఎన్నికల సమయమే సరైనది. ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు, సీపీఎస్ రద్దు, సకాలంలో డిఏ చెల్లింపు, హెల్త్ స్కీం అమలు వంటి గ్యారంటీలను ఇచ్చేలాగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు రాజకీయ పార్టీలపై ఒత్తిడి చేయాలి.

# ఇంకెన్నాళ్లు ఈ కట్టు కథలు పుక్కిటి పురాణాలు

ఇంతన్నాడింతన్నాడే గంగరాజు ముంతమామిడి పండన్నాడే గంగరాజు, హస్కన్నాడు బుస్కన్నడే గంగరాజు, నన్నొగ్గేసేల్పోన్నడే గంగరాజు అన్నట్లు ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు. ఈ మధ్య సినిమా నటుల నటన, డైలాగ్ డెలివరీ తలదన్నేట్లు ప్రసంగాలు ఉంటున్నాయి, ప్రజలు న్యూస్ ఛానెల్స్ లో ఎంటర్టైన్మెంట్ చూస్తున్నారు. దేశంలో హరిదాసులు, పిట్టలదొరలు, పగటివేషగాళ్ళు అంతరించిపోయాయని బాధపడే వారు ఇప్పుడు నాయకుల ప్రసంగాలలో వారిని చూసుకుంటున్నారు. ప్రధానమంత్రి నుండి రాష్ట్ర మంత్రులు మాట తీరు పగటివేషగానికి ఎక్కువ పిట్టలదొరకు తక్కువ అన్నట్లు ఉంది. మూడు సంవత్సరాల కిందట కేసీఆర్ మోడీల మధ్య జరిగిన సంభాషణను గుండెల్లో దాచుకొని నిన్ననే తెలంగాణ గడ్డపై ఉద్వేగపూరిత వాతావరణంలో ఛలోక్తులు విసురుతూ ప్రజలకు విడమరచి చెప్పారు. కేసీఆర్ కు మోడీ కళ్ళల్లోకి కళ్ళు పెట్టి చూడలేదని, అవినీతి కేసీఆర్ తన పంచన చేరలేదని తన పార్టీలో అవినీతికి కుటుంబ రాజకీయాలకు తావుండదని తేల్చి చెప్పారు. కార్పొరేటు ఎగవేతదారులు ఎక్కువ మంది బీజేపీ పార్టీకి చెందిన వారు, ఎల్ఐసి, ప్రభుత్వరంగ బ్యాంకులు, సంస్థలకు కుచ్చుటోపీ పెట్టినవారు ఏ పార్టీలో ఉన్నారో. జెడిఎస్ కుమారస్వామి, అప్నా దళ్ అనుప్రియ పటేల్, చిరాగ్ పాశ్వాన్ పార్టీలు ఎన్డిఏ లో ఉన్న సంగతి తెలియదా? కోట్లకు కోట్లు బ్యాంకులను ముంచిన సుజనా చౌదరి, సియం రమేష్, కాంగ్రెస్ లో ఉన్నప్పుడు ఇడి కేసులు ఉన్న జోతిరాధిత్య సింధియా, బిసిసిఐ జయ్ అమిత్భాయ్ షా ఏ పార్టీలో ఉన్నారో తెలియదా ? తెలంగాణ పురపాలక శాఖ మంత్రి మాట్లాడుతూ కూటిలో రాయి తీయనోడు ఏటిలో రాయి తీస్తాడా అని మాట్లాడాడు. అవును మీరు పురపాలక శాఖ మంత్రిగా ఉండి మీరు నివశించే ప్రాంతంలో డ్రైనేజ్ పైపులు పగిలి నిత్యం రోడ్డు మురుగునీటితో తడిసి ముద్దవుతున్నాయి. నాళాలలో గత రెండు నెలల్లో ఏడుగురు చనిపోయారు. వర్షం పడిందంటే వణుకు పుడుతుంది. రాష్ట్ర ప్రజలకు నీళ్లు, నిధులు, నియమకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యం కానీ, కేసీఆర్ హామీ ఇచ్చిన అమలు చేయడం లేదు. సచివాలయం నిర్మాణం, బతుకమ్మ చీరల పంపిణీ, యాదాద్రి అభివృద్ధికి నిధులు వెచ్చించడం దృష్టి కేంద్రీకరించిన కేసీఆర్, రాష్ట్రంలో నిరుద్యోగం, ఉపాధి లేక యువత తీవ్ర నైరాశ్యంలో ఉన్నారు. ప్రభుత్వ బడుల్లో పదహారు వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో పదివేలకు పైగా అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉంది విశ్వవిద్యాలయాల్లో శ్మశాన ప్రశాంతత నెలకొంది. సర్కారు బడులలో సకల వసతులు అని ప్రచార ఆర్భాటాలకు పరిమితమై, తన అనుచరగణం నిర్వహిస్తున్న ప్రయివేటు కళాశాలలకు, విశ్వవిద్యాలయాలకు పెద్ద ఎత్తున సహకారం అందిస్తూ విద్యా వ్యాపారాన్ని పోషిస్తూ బహుజనులకు విద్యను దూరం చేసి సర్వనాశనం చేశారు. సుస్థిర అభివృద్ధి మా డిఎన్ఏ లో ఉందని నగరమంతా డప్పు కొట్టుకుంటున్నారు. దేశములోనే వైద్యవిద్యకు పెద్దపీట వేశామని ఫ్లెక్సీలు కట్టి ప్రచారం చేస్తున్నారు. వైద్య విద్య బోధించడానికి అధ్యాపకులు లేరు, పదిహేను సంవత్సరాల కిందట వెలసిన రిమ్స్ ఆదిలాబాద్ లో పట్టుమని పదిమంది శాశ్విత అధ్యాపకులు లేరు, కొత్తగా వచ్చిన వైద్య కళాశాలల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో చెప్పనక్కర్లేదు. నగరం నడిబొడ్డున ఉన్న నేచురోపతి, ఆయుర్వేదిక్, యునాని, హోమియోపతి కళాశాలల్లో పట్టుమని నలుగురు అధ్యాపకులు లేరు. అక్కడ విద్యార్థులకు అనాటమీ, పెథాలజీ, బయో కెమిస్ట్రీ, ఫార్మకాలజి ప్రొఫెసర్లు లేక గాంధీ ఉస్మానియా కళాశాలల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. వంద సంవత్సరాలు ఘనకీర్తి గడించిన ఉస్మానియా విశ్వవిద్యాలయము, సాంకేతికకు మారుపేరుగా ఉన్న జేఎన్టీయూ హైదరాబాద్, ఉత్తర తెలంగాణలో తలమానికంగా ఉన్న కాకతీయ విశ్వవిద్యాలయం అధోగతి పట్టించిందెవరు? అలాగే కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న సంస్థలు ఎన్జిఆర్ఐ, ఐఐసిటి, జీఎస్ఐ, జినోమ్, సిడిఎఫ్డి, ఫుడ్ టెక్నాలజీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, సెంట్రల్ ఫార్మా ఇన్స్టిట్యూట్, డిఎల్ఆర్ఎల్ నిధులు లేక నీరసించిన సంగతి తెలియదా? . ట్రాఫిక్ నియంత్రణ లేకుండా పోయింది, కాలుష్యం, ప్రమాదకర వ్యర్థాలు, సీజనల్ వ్యాధులు రోగాలు ప్రబలుతున్నా పట్టించుకోరు. భారతదేశంలో పట్టణీకరణ, అనుబంధ రంగాల అసమానతలను పరిష్కరించడానికి బహుముఖ విధానం అవసరం. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా స్థిరమైన పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు సరసమైన గృహాలపై దృష్టి సారించడం. పరిశ్రమ అవసరాలు శ్రామిక శక్తి సామర్థ్యాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను పెంపొందించడం, ఉపాధిని నిర్ధారించడం. వలస ఒత్తిళ్లను తగ్గించేందుకు వ్యవసాయ ఉత్పాదకత, గ్రామీణ మౌలిక సదుపాయాలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థల వైవిధ్యాన్ని ప్రోత్సహించే విధానాలను అమలు చేయడంలేదు. సంస్కరణల ద్వారా అనధికారిక రంగం అధికారికీకరణను ప్రోత్సహించడం, కార్మికులకు మెరుగైన వేతనాలు, సామాజిక భద్రత, క్రెడిట్ మరియు శిక్షణ పొందడం, వృత్తి విద్యలపట్ల పునశ్చరణ తరగతులు నిర్వహించడం, నైపుణ్యాలను పెంచడం వంటివి పట్టించుకున్న పాపాన పోలేదు. నగరంలో వెలసిన ఎంఎస్ఎంఇ, జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ, సెంట్రల్ టూల్ డిసైన్, మేనేజ్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసర్చ్ పనితీరు పూర్తి పేలవంగా ఉంది. ప్రాంతీయ అసమానతలను తగ్గించడానికి వెనుకబడిన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ పారిశ్రామికీకరణలో పెట్టుబడి పెట్టడం ద్వారా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించడం. ఈ సమస్యలను పరిష్కరించడం ద్వారా, భారతదేశం పట్టణీకరణ ప్రయోజనాలను ఉపయోగించుకోవచ్చు, రంగాలలో సమానమైన వృద్ధిని ప్రోత్సహించవచ్చు మరియు మరింత సమగ్రమైన మరియు స్థిరమైన అభివృద్ధి పథాన్ని నిర్ధారిస్తుంది. సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నప్పటికీ, సవాళ్లు పరిమితులు ఉన్నాయని గుర్తించడం చాలా అవసరం. వృద్ధిలో చేరికను సాధించడంలో తెలంగాణ ఇబ్బందులు ఎదుర్కుంటోంది. సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించడానికి ప్రయత్నాలు చేసినప్పటికీ, తెలంగాణలో ప్రాంతీయ అసమానతలు కొనసాగుతున్నాయి. అభివృద్ధి మరియు ఆర్థిక అవకాశాలు హైదరాబాద్ వంటి పట్టణ ప్రాంతాల్లో కేంద్రీకరించబడతాయి, అయితే గ్రామీణ మారుమూల ప్రాంతాలు మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ ఉపాధి అవకాశాలను పొందడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. పట్టణ-గ్రామీణ విభజనను తగ్గించడం అన్ని ప్రాంతాలలో సమతుల్య అభివృద్ధిని నిర్ధారించడం ఒక ముఖ్యమైన సవాలుగా మిగిలిపోయింది. విజ్ఞతగల ప్రజలు రాబోయే రోజులల్లో అవకాశవాద మతోన్మాద పార్టీలకు బుద్ధి చెబుతారని ఆశిద్దాం.

**డా. యం. సురేష్ బాబు**

# విద్య సరుకు కాదు...

'విద్య ఒక సామాజిక వస్తువు. సరుకు కాదు. దీన్ని మార్కెట్లో అమ్మడం లేదా కొనడం చేయకూడదు. ప్రైవేటీకరణ అనేది విద్యాహక్కును కుదిస్తుంది' అంటారు నెల్సన్ మండేలా. 'రాజకీయంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా అణచివేసే సమాజంలో అణగారిన వ్యక్తుల సృజనాత్మకతను వెలికితీసి స్వేచ్ఛను ప్రసాదించే శక్తులను పెంపొందింప చేసేదే విద్య' అని ప్రముఖ విద్యావేత్త పాలో ఫ్రియరీ అభిప్రాయం. 1990లో నూతన ఆర్థిక సంస్కరణల ప్రారంభమైన తర్వాత ప్రభుత్వాలు అన్ని రంగాలతో పాటు విద్యను కూడా తమ పౌరులకు అందించవలసిన సామాజిక బాధ్యత నుండి తప్పుకొని మార్కెట్ శక్తుల చేతిలోకి పూర్తిగా అప్పగించే దిశగా ప్రయాణం ప్రారంభించి ఇప్పటికే మూడు దశాబ్దాలు దాటింది. భారతదేశంలో 1978లో ప్రయివేటు విద్యాసంస్థలలో 3.4 శాతంగా ఉన్న విద్యార్థులు 1993 నాటికి 9.2 శాతంగా పెరిగారు. 2021-22 యుడిఐఎస్ఇ ప్రకారం 2022 నాటికి ప్రయివేటు విద్యాసంస్థల్లో విద్యార్థులు 33 శాతానికి పెరిగారు. ప్రయివేటు పాఠశాలల సంఖ్య 2.3 శాతం నుండి నేడు 23 శాతానికి చేరాయి. ఈ గణాంకాలు గత మూడు దశాబ్దాల కాలంలో దేశంలో పాఠశాల విద్యలో 90 తర్వాత పెరిగిన ప్రైవేటీకరణ వేగాన్ని తెలియజేస్తున్నది. దాదాపు 8 కోట్ల 83 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారు. 3 లక్షల 41 వేల మంది ఉపాధ్యాయులు ఈ సంస్థల్లో పనిచేస్తున్నారు. వీరు మొత్తం ఉపాధ్యాయుల్లో 38 శాతంగా ఉన్నారు. యునెస్కో వారి జిఇఎమ్ (గ్లోబల్ ఎడ్యుకేషన్ మోనిటరింగ్ రిపోర్ట్)-2022 నివేదిక ప్రకారం 2014 నుండి స్థాపించిన 97 వేల పాఠశాలల్లో 67 వేల ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. యునెస్కో గణాంకాల ప్రకారం 187 దేశాల్లో పాఠశాల విద్యను ప్రైవేటుపరం చేసిన దేశాల్లో భారత్ 15వ స్థానంలో ఉంది అంటే ఇక్కడ పాఠశాల విద్య ఎంత వేగంగా మార్కెట్ పరం అవుతుందో అర్థం చేసుకోవచ్చు. మన పొరుగునే ఉన్న శ్రీలంకలో సైతం ప్రాథమిక స్థాయిలో 3.2 శాతం మంది విద్యార్థులు మాత్రమే ప్రయివేటు పాఠశాలల్లో చదువు తున్నారని యునెస్కో గణాంకాలు తెలియజేస్తున్నాయి. భారతీయ సమాజంలో పిల్లలను చదివించుకోవాలనే ఆకాంక్ష పెరగడం ఒక సానుకూల అంశం. గతంలో లాగా పిల్లలకు నాలుగు అక్షరం ముక్కలు వస్తే చాలనుకునే దశ నుండి పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఈ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను స్థాపించి నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వం విఫలం కావడం విద్యార్థులు ప్రైవేటు బాట పట్టడానికి ఒక ప్రధాన కారణం. యునెస్కో జిఇఎమ్-2022 ప్రకారం ప్రైవేటుకు వెళుతున్న విద్యార్థులలో 73 శాతం తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందటం లేదని, ఇంగ్లీష్ మీడియం విద్య కోసం 12 శాతం మంది, 10.2 శాతం ప్రభుత్వ స్కూలు అందుబాటులో లేకపోవడం వలన, 4.7 శాతం ఇతర కారణాలు ప్రైవేటు బాట పడుతున్నారని తెలియజేస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి ఏడు పాఠశాలలకు ఒక పాఠశాలలో ఐదు తరగతుల వరకు ఒకే ఒక ఉపాధ్యాయుడు బోధిస్తున్నారు. కానీ ప్రైవేటు పాఠశాలల్లో 81.4 శాతం పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు ఉండకూడదని అనేక నివేదికలు, ఎన్ఇపి (నూతన విద్యా విధానం) వంటివి సూచించాయి. అయినప్పటికీ ప్రభుత్వాలు ఉపాధ్యాయులపై బోధనేతర పనులు మోపడంతో బోధనా సమయం హరించుకుపోతున్నది. ఇది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యతను తీవ్రంగా దెబ్బతిస్తున్నది. అందువలన ప్రభుత్వ పాఠశాలలు సామాన్య ప్రజల నమ్మకాన్ని కోల్పోయాయి. ఐదు తరగతులకు ఒకే ఒక ఉపాధ్యాయునిచే బోధించడం అంటే విద్యా హక్కును నిరాకరించడమే అవుతుంది. కేంద్ర విద్యాశాఖ గణాంకాల ప్రకారం ఇప్పటికే దేశవ్యాప్తంగా 1:30 నిష్పత్తిలో పది లక్షల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి మొత్తం ఉపాధ్యాయులలో 15.7 శాతం. దీనినిబట్టే ప్రభుత్వ విద్యపై ప్రభుత్వాల ప్రేమ అర్థమవుతుంది.




విద్య ప్రాథమిక లక్ష్యాలు పట్టవా?
విద్య ద్వారా సాంఘిక జాతీయ సమైక్యతను సాధించడం, ప్రజాస్వామిక విలువలు అభివృద్ధి పరచడం, సాంఘిక నైతిక విలువలను అభివృద్ధి పరచడం, అంతర్జాతీయ అవగాహన పెంపొందించడం వంటి లక్ష్యాలను కొఠారి కమిషన్ సూచించింది. జాతీయ విద్యా విధానం(ఎన్ఇపి)-1986 కూడా ప్రాథమిక స్థాయిలో మాతృభాషలో బోధన, క్రీడలకు వ్యాయామానికి సముచిత స్థానం, లౌకికత మానవతా విలువలు పెంపొందించడం, విద్యలో సమాన అవకాశాలు కల్పించడం వంటి లక్ష్యాలను నిర్దేశించింది. నూతన విద్యా విధానం కూడా దాదాపుగా ఇదే లక్ష్యాలను సూచించింది. దాదాపుగా దేశంలో సగం మంది పిల్లలు చదువుతున్న ప్రైవేటు విద్యాసంస్థల నిర్వహణ, బోధనా విధానాలపై పర్యవేక్షణ లేకుండా భవిష్యత్తు భారతాన్ని నిర్మించలేం. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు ఆశించిన మేర లేవనేది అసర్ నివేదిక, యునెస్కో వారి జిఇఎమ్ రిపోర్టుల ద్వారా స్పష్టం అవుతుంది. రెండవ తరగతి స్థాయి పాఠ్య పుస్తకాన్ని చదవగలిగిన 3వ తరగతి విద్యార్థులు 20.5 శాతం, ఐదో తరగతి విద్యార్థులు 42.8 శాతం మంది ఎనిమిదో తరగతి విద్యార్థులు 69.2 శాతం మంది మాత్రమే ఉన్నారు అంటే ఈ విద్యాసంస్థల్లో నాణ్యతను అర్థం చేసుకోవచ్చు. విద్య ప్రైవేటీకరణతో విద్యారంగంలో నూతన సవాళ్ళను ఎదుర్కోవాల్సి వస్తున్నది. ప్రైవేటీకరణ విధానాలు పాఠశాలల్లో పెట్టుబడి పెట్టి నిర్వహించడం వరకే పరిమితం కావడంలేదు. విద్య ప్రాథమిక లక్ష్యాన్ని మరిచిపోయేలా నూతన లక్ష్యాలను, నిర్వహణ విధానాలను ప్రవేశపెడుతున్నాయి. ఇవి మార్కెట్ విలువలను పెంచే విధంగా విద్యను మార్చి విద్యలో మాధుర్యాన్ని కోల్పోయేలా చేస్తున్నాయి. విద్యాసంస్థల మధ్య లాభాల పోటీలో భాగంగా పాఠశాలల పని వేళలను పెంచటం, పాఠశాల స్థాయిలోనే జెఇఇ, నీట్, ఐఎఎస్ వంటి పోటీ పరీక్షలకు సంసిద్ధులను చేయడమనే పేరుతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెంచుతున్నాయి. విద్యా స్వభావాన్ని మాత్రమే కాకుండా కీలకమైన సామాజిక సాంస్కృతిక సంబంధాలను కూడా రూపాంతరం చెందిస్తున్నాయి. 3.75 లక్షల కోట్ల డాలర్ల డిజిపితో ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం 2025 నాటికి ప్రపంచంలో ఐదు ట్రిలియన్ల డాలర్లతో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించబోతోందని ప్రధాని నరేంద్ర మోడీ ఘనంగా చెప్పుకోవడం చూస్తున్నాం. ఇటువంటి దేశంలో భావి భారత పౌరుల విద్య కోసం మూడు శాతం లోపు మాత్రమే ఖర్చు పెడుతూ...విద్యను అందించవలసిన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ల చేతుల్లో పెట్టడం దేశభక్తి అవుతుందా? విద్యార్థులకు అసమాన అవకాశాలను కల్పించే ఈ విద్యా వ్యవస్థను మార్చి కొఠారి కమిషన్ సూచించిన విధంగా కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలి. కత్తులు దూసే విద్యా వ్యాపారంలో బలవుతున్న బాలల జీవితానికి రక్షణ కల్పించాలి. విద్యార్థులకు విరామ సమయం, ఆటలాడుకునే హక్కు తగిన సౌకర్యాలు విద్యా సంస్థలు కల్పించాలి.

# దళితులపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలి

## నిజ నిర్ధారణ చేసిన వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు



తిరుపతి, అక్టోబర్ 05 (ప్రజాపాలన న్యూస్): గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో తిరుపతి అంబేద్కర్ భవనం చైర్మన్ మరియు ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.పరమశివన్ మాట్లాడుతూ శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో దళితులపై నిత్యం బోగస్ కేసులు పెడుతున్నారని. అదేవిదంగా ప్రజాసమస్యలపై పోరాడుతున్న దళిత నాయకులపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని నిజ నిర్ధారణ చేసిన వివిధ ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. వివరాల్లోకి వెళితే 1996 లో మల్లం మట్టెయ్య అలియాస్ గురవయ్య కుమారుడు మల్లం సుబ్బయ్యకు సర్వేసం 81/1 లో ఎ. 2-95 సెంట్లు మరియు మెరుంబత్తాయ్య తండ్రి నారయ్యకు సర్వేసం 8/3 లో ఎ. 2.98 సెంట్ల భూమి ప్రభుత్వం డి.కె.టి పట్టాలు మంజూరు చేశారని. అప్పటి నుండి వారి అనుభవంలో ఉన్నదని, సదరువ్యక్తుల మరణాంతరం వారి వారి వారసులు సదరు భూమి అనుభవంలో ఉన్నదని, వర్షాధార పంటలు పండించి జీవనం సాగిస్తున్నారని, 2007 సంవత్సరము ఏలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా సదరు భూములను రెవిన్యూ రికార్డుల నుండి తొలగించారని (పసలీ నెం 1416-1417) స.నెం 8/1లో గల ఎ.2.95 సెంట్లను ఎ.1.70 సెంట్లకు విస్తీర్ణం తగ్గించి, వేలూరు దేవి %ఐ/శీ% వెంకటెశులు ఆచారి పేరుమీద అదేవిదంగా సర్వే. నెం 8/3లో గల.ఎ.. 2-98 సెంట్ల భూమికి గాను ఎ.1.78 సెంట్లుగా విస్తీర్ణం తగ్గించి వేలూరు. పరమేశ్వరి %ఐ/శీ% వెంకటేశులు ఆచారి పై రెవిన్యూ రికార్డులలో విస్తీర్ణం తగ్గించి మిగిలిన భూమిని వారి కుటుంబ సభ్యుల పేరిట సబ్ డివిజన్ చేసి ఉన్నారని. ఈ విషయమై సంబంధిత దళిత కుటుంబాలు 10-08-2023 న స్పందనాలో జిల్లాకలెక్టరుకు అర్జీ సమర్పించగా ఆర్డీవో కాళహస్తికి వ్రాసారని తరువాత ఆర్డీవో ని కలిస్తే ఆర్డిఓ శ్రీ కాళహస్తికి ఎమ్మార్వోని కలవమన్నారని. ఎమ్మార్వో గారిని కలిసిన ఎలాంటి న్యాయం జరగని పక్షంలో, దళిత నాయకుడు జై భీమ్ ఆర్మీ అధ్యక్షుడు పులి శ్రీకాంత్ కి జరిగిన విషయాన్ని విన్నవించుకోగా అతను ఆర్టిఐ ద్వారా కొన్ని రెవెన్యూ రికార్డులను తెప్పించుకొని చూసి ఈ విషయంలో ఆర్డిఓని కలిసిన ప్రయోజనం లేదన్నారని, 03-09-2023న సదరు భూమి నిజమైన వారసుల పిల్లలు మేరం. పరందామయ్య, మేరం. ధనలక్ష్మి, మేరం. ఆనంద్ మరియు సునందాలు తమ భూమి దగ్గరకు వెళ్లి పరిశీలించగా మదన్ మోహనరెడ్డి అనే అతను సదరు భూమి చుట్టు పెంచింగ్ వేచి ఇతర అభివృద్ధి పనులు చేస్తున్నారని వాళ్ళ అమ్మ బుజ్జమ్మ మేము లీజుకు తీసుకున్నాము అని చెప్పారని. అప్పుడు బుజ్జమ్మ విష్ణు కెమికల్ ఫ్యాక్టరీ దగ్గర ఉన్న షాపు దగ్గరకు వెళ్లి పై చెప్పిన వారు వచ్చారని 10.30 చెప్పగా 11 గంటలకు ఆభూమిని లీజును ఇచ్చిన పరమేశ్వరి %ఒ%/0 వెంకటేశులు ఆచారి మరియు వాళ్ళ అల్లుడు గిరి సదరు భూమిదగ్గరకు వచ్చి ఈ భూమి మాది అని దౌర్జన్యంగా వాళ్ళను కొట్టడాని వెళ్లారని. వాళు ్ళ పులి శ్రీకాంత్ కి ఫోన్ చేయగా పులి శ్రీకాంత్ సంఘటనా స్థలానికి వచ్చి వాళ్లను సర్దుబాటు చేస్తుండగా అక్కడే ఉన్న పనిముట్లలో ఒక చిన్న పనిముట్లను తీసుకున్న గిరి కోపంతో పట్టుకొని మీరు ఇక్కడి నుండి వెళ్లకపోతే నేను గొంతు కోసుకుంటానని చెప్పి బెదిరిస్తుండడంతో పక్కనే ఉన్న వాళ్ళ అత్త పరమేశ్వరి నువ్వెందుకు గొంతు కోసుకుంటావు అని అతని చెయ్యిని లాగగా అది అతని చెయ్యికి గీసుకుందని, వెంటనే వాళ్లు వెళ్లి సంబంధిత పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడంతో ఎలాంటి విచారణ చేయకుండా సి.ఐ ఏకపక్షంగా దళితులపై తప్పుడు కేసులు పెట్టారని, దీని వెనక శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఉన్నారని, భూమిని లీజుకు తీసుకున్న వ్యక్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అనుచరుడని గతంలో పులి శ్రీకాంత్ కు ఎమ్మెల్యే కు మధ్య జరిగిన ఒక గొడవ కారణంగా ఎమ్మెల్యే దగ్గరుండి పులి శ్రీకాంత్ మరియు ఇతర దళితులపై 307 ఐ.పి.సి అటెంటు మటర్ కేసు పెట్టి ఇరికించాడని అంతేగాక వియ్యంపల్లికి చెందిన కూలీ రవి పై ఏడు కేసులు, అతని కొడుకు పై పన్నెండు కేసులు పెట్టి స్థానిక ఎమ్మెల్యే ఇరికించాడని, బోగస్ కేసుల వెనక ఎమ్మెల్యే ఉన్నాడని, నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు బలంగా నమ్ముతున్నారన్నారు. బేసరత్తుగా ఈ కేసులను రద్దు చేసుకోకపోతే రాబోయే రోజుల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గం మొత్తం ధర్నాలు చేస్తామన్నారు. ప్రజా ప్రతినిధిగా గెలిపించినా దళితులపైనే తప్పుడు కేసులు పెడుతున్న స్థానిక ఎమ్మెల్యే మరియు వారి అనుచరులపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఎమ్మెల్యే మాటలు విని ఎలాంటి విచారణ చేయకుండా పోలీసులు ఒంటెద్దు పోకడలతో బోగస్ కేసులు విషయంలో పోలీసులు సిగ్గుపడాలని, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఎమ్మెల్యేకు వత్తాసు పలకడం ప్రజాసంఘాలు మరియు వి.సీ.కే పార్టీ పూర్తిగా ఖండిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నిజ నిర్ధారణ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎం.ప్రభు మరియు వి.సీ.కే పార్టీ స్టేట్ సెక్రటరీ, ఉద్యోగ సంఘాల నాయకుడు డాక్టర్ ఎం.ప్రసాద్ రావు, అంబేద్కర్ భవనం పరిరక్షణ కమిటీ నాయకులు సురేష్, చెన్నకేశవులు, బిట్టు (పవన్ కుమార్), చందమామల కోటయ్య, సదాశివం, ఇంద్రముని, గిరి, ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైల్లో ఉన్న తెదేపా నేతలను పరామర్శించిన దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ అక్టోబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి ఇటీవల కాలంలోతెదేపా నాయకులపై కేసులు బనాయించి సబ్ జైలులో ఉన్న టీడీపీ నేతలను మాజీ మంత్రిదేవి నేని ఉమామహేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శించారు ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూఐపీఎస్ అధికారులకు తాడేపల్లి కొంప నుం డి డిఫ్యాక్టో మినిస్టర్, సకల శాఖామంత్రి సజ్జల రా మ కృష్ణారెడ్డి తప్పుడు కేసులు, తప్పుడు సెక్షన్లు పెడుతు న్నాడన్నారుఒక్కో నియోజకవర్గంలో 20వేల నుండి 30వేలు దొంగ ఓట్లు పెట్టడానికి సజ్జల భార్గవ్ రెడ్డి కు ట్రలు చేస్తున్నాడన్నారుఏదీ ఏమైనా ఎవరెన్నీ కేసులు పెట్టుకున్నా చంద్రాబాబు నాయుడు కడిగిన ముత్యం లా బయటకొస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరు లు తదితరులు పాల్గొన్నారు

## సేవాభావంతో మెలగాలి: కొవ్వలి



నరసాపురం, అక్టోబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకొని ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అన్నారు. గురువారం స్థానిక ఏడవ వార్డులోని తన నివాసంలో పలువురికి ఇంగ్లీష్ మందులను రామ్మోహన్ నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు చెందిన ఎంతోమంది రోగులు ఆర్థిక స్థోమత లేక మందులను కొనుక్కోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అటువంటి వారిని గుర్తించి కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి అవసరమైన మందులను కొవ్వలి ఫౌండేషన్ వాలంటీర్ల ద్వారా ప్రతి నెల ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. వైద్య, విద్యా, సామాజిక, ఉద్యోగ, ఆధ్యాత్మిక పరంగా సమాజానికి కొవ్వలి ఫౌండేషన్ అందిస్తున్న సేవలను రామ్మోహన్ నాయుడు వివరించారు.

## ఉత్తమ రైతు హరినాధ్ రాజుకు సన్మానం



ఉండి, అక్టోబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : వ్యసాయంలో అధిక దిగుబడులు సాధిస్తూ, కొత్త వరి వంగడాలు సాగు చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న రైతు భూపతిరాజు హరినాధ్ రాజు అభినందనీయుడని మార్టేరు వ్యవసాయ పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త ఎం. భరతలక్ష్మి అన్నారు. గురువారం మార్టేరులో రబీ విత్తనదినోత్సవం సందర్భంగా హరినాధ్ రాజును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో కృషి చేస్తున్న హరినాధ్ సేవలను గుర్తించి ఈ సత్కారం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేగేశ్న అనంత లక్ష్మి, కన్నెగంటి రూత్ కళ, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ రుద్రరాజు నరసరాజు, క్లబ్ ఉపాధక్షులు సత్తి బ్రహ్మారెడ్డి, గాదిరాజు రంగరాజు, లయన్స్ క్లబ్ సభ్యులు గాదిరాజు వెంకటేశ్వర రాజు, ముదునూరి శివరామరాజు, కాగిత మహంకాళి, కలిదిండి సీతారామరాజు, బుద్ధరాజు సుబ్బరాజు, బొండాడ కేశవరావు, గొట్టుముక్కల రాము, నంబూరి కాశీ విశ్వేశ్వరరావు, పాలతీర్థ నరసింహరావు, బొండాడ సూర్య బ్రహ్మానందం తదితరులు ఉత్తమ రైతు హరినాధరాజును అభినందించారు.

# సన్నగిల్లిన పారిశుద్ధ్యం




ఏర్పేడు, ప్రజాపాలన ప్రతినిధి :కొన్ని నెలలుగా ఏర్పేడు శివారులో హెచ్పీ గ్యాస్ సమీపాన నేషనల్ హైవే పక్కన విచ్చలవిడిగా చికెన్ వ్యర్థాలను, చికెన్ సెంటర్ యజమానులు రోడ్డు ప్రక్కన వ్యర్థాలను పడ వేయడం వలన దుర్గంధమైన వాసన రావడంతో వాహన దారులు వాసన భరించలేక అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఆ ప్రాంతంలోని వ్యర్థాలను తొలగించి వాహనదారులకు మరియు ప్రజలకు ఎలాంటి వ్యాధులకు గురికాకుండా, వ్యర్థాలను చికెన్ సెంటర్ యజమానులు రోడ్డు ప్రక్కన పడవేయకుండా తగు జాగ్రత్తలు పాటించాలని పాటించిన యెడల చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించాలని వాహనదారులు వాపోతున్నారు.

## సమస్యపై వెంటనే స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు: పులివర్తి సుధా రెడ్డి




ఎర్రవారిపాలెం మండలం, అక్టోబర్ 05 (ప్రజాపాలన న్యూస్): మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై "బాబుతో నేను" అనే కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం, యర్రావారి పాలెం,చింతగుంట పంచాయతీ, చిన్నబయలు హరిజనవాడలో బుధవారం రోజున కరపత్రాలను పంచుతూ పర్యటిస్తున్న సమయంలో గ్రామస్థులు సుధా రెడ్డికి గ్రామంలోని పలు సమస్యలను వివరించారు. వీటిలో ఒకటి కరెంటు స్తంభం విరిగిపోవడంతో ప్రత్యామ్నాయంగా విద్యుత్ అధికారులు పొడవైన వెదురు కట్టేను కరెంటు స్తంభంలా ఏర్పాటుచేశారు. అధికారుల పనితీరుపై ప్రశ్నిస్తూ బుధవారం రోజున మీడియా సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలలోని పలు సమస్యలను వివరించారు. అందులో ఒకటి 9 నెలలుగా కట్టె కరెంటు స్తంభంపై విద్యుత్ తీగలు...పై అధికారులను ప్రశ్నించారు. గురువారం రోజున అనగా 24 గంటల్లోనే అధికారులు స్పందించి సిమెంట్ కరెంటు స్తంభం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు పులివర్తి సుధారెడ్డి గారికి రెండు చేతులు జోడించి 9 నెలలుగా పరిష్కారం కానీ సమస్యను ఒక్కరోజులో పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రశ్నించిన సమస్యపై వెంటనే స్పందించిన అధికారులకు పులివర్తి సుధా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదేవిధంగా సమస్యలపై టీడీపీ ప్రశ్నిస్తూనే ఉంటుందని అధికారులు మాకు పూర్తిగా సహకరించాలని ఆమె కోరారు.

## స్వర్ణాంధ్రలో ఉపాధి నైపుణ్య అవగాహన సదస్సు



నరసాపురం, అక్టోబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం మండలం సీతారామపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం కాకినాడ జె.ఎన్.టి.యులో ట్రైనింగ్ మరియు ప్లేస్ మెంట్ విభాగంలో డైరెక్టరుగా పని పనిచేస్తున్న ప్రొఫెసర్ కె.వి.ఎస్.జి మురళీకృష్ణచే తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధి నైపుణ్యాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నూరు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ నైపుణ్య అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మురళీకృష్ణ పాల్గొని ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఉన్నత విద్యావకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ బొమ్మా రామకృష్ణ కోఆర్డినేటరుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి. సత్యనారాయణ, కోశాధికారి కె.వేంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సురేష్ కుమార్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొనినారు.

## వాసవి క్లబ్ కు గుడిపాటి రీకాన్ అవార్డులు అందజేసిన ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్



కారంపూడి...అక్టోబర్05...ప్రజాపాలన.. ప్రతినిధి... పట్టణం లోని శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానమునందు రీజియన్ లో కారంపూడి వాసవి క్లబ్ చేసిన సేవా కార్యక్రమాలకు సంబంధించి వాసవిక్లబ్ అధ్యక్షులు కర్నాటి నరసింహారావు ప్రధాన కార్యదర్శి వెచ్చ మహేష్ ట్రెజరర్ ఆతుకూరి భాస్కర్ కు ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ భవిరిశెట్టి రామారావు ,ముచ్చర్ల రామకోటేశ్వరావు చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా వాసవి సేవాదళ్ ప్రధాన కార్యదర్శి గుండా వెంకట ఉమామహేశ్వరరావు ఆర్యవైశ్య నాయకులు సూరే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలును కలిసిన అధ్యక్షులు అట్లూరి



గుంటూరు. అక్టోబర్ .5.( ప్రజా పాలన ప్రతినిధి.) భారత జాతీయ దళిత క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో అట్లూరి విజయ్ కుమార్ నాయకత్వంలో గౌరవ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు ని కలిసి దళిత క్రైస్తవ హక్కుల కోసం దళిత క్రైస్తవులను ఎస్సీ గా గుర్తించాలని అర్జీ ఇవ్వడం జరిగినది. ఎంపి గారు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఎన్నో సంవత్సరాలుగా దళిత క్రైస్తవులను ఎస్సీ హోదా కల్పించాలని ప్రయత్నం చేస్తున్న దళిత క్రైస్తవ సోదరులుకు సపోర్టుగా మా నాయకులు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారు ఇటీవల అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగినది. కేంద్ర ప్రభుత్వం ఈ యొక్క బిల్లును ఆమోదించకుండా క్రైస్తవులకు ఇతరులకు అన్యాయం చేస్తూ ఉన్నారని బాధను వ్యక్తపరిచి ఉన్నారు, మా పార్టీ నుంచి మీ యొక్క ఉద్యమంకు మీ యొక్క సమస్యకు మద్దతుగా మా సహాయ సహకారాలు అందిస్తామని కృష్ణదేవరాయలు గారు అన్నారు, ఈ ప్రోగ్రాం జాతీయ కోఆర్డినేటర్ అట్లూరి విజయ్ కుమార్ తో మాట్లాడుతూ ఈ దేశంలో అన్యాయాన్ని దళిత క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయాన్ని గత 18 సంవత్సరాల నుండి దళిత క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీస్తున్న బిజెపి ప్రభుత్వంపై అనేక మారుల విన్నవించుకున్న దళితులని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను క్రిస్టియన్ మైనారిటీలను పట్టించుకోకపోవడం అంతేకాక చాలా బాధాకరం, ఏదైతే దళితులు అనుభవిస్తున్న వివక్షను తొలగించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని గడమెత్తి చాటడం కోసం దళితులంతా ఏకమై చలో ఢిల్లీ కార్యక్రమానికి మీ యొక్క మద్దతును తెలియజేసినందుకు ధన్యవాదాలు చెబుతూ క్రైస్తవులు అందరం కూడా మీకు కృతజ్ఞులుగా ఉండి మా దళిత క్రైస్తవుల బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించినందుకై మీకు మీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈనెల 18వ తారీఖున జరగబోవు చలో ఢిల్లీ కార్యక్రమానికి మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని మనస్ఫూర్తిగాకోరడమైనది .ఈ కార్యక్రమనికి అందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాల్వ చిన్న బాబు , జిల్లా అధ్యక్షులు ఘంటసాల ధర్మారావు గారు, జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు జల్లి మోజెస్ , రాష్ట్ర కార్యదర్శి పల్లపు విజయ్ కుమార్ , మరియు రాష్ట్ర ఎంఆర్పిఎస్ రాష్ట్ర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి నియోజ కవర్గ వ్యాప్తంగాముప్పాళ్ళ నందిగామ పట్టణంలోని అనాసాగరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపట్టణం లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డీవీఆర్ కాలనీలో – అనాసాగరంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి.. మెరుగైన వై ద్య సేవలు అందించడం జరుగుతుందన్నారువైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి మూడు రకాల టెస్టులు బీపీ, షు గర్, హిమోగ్లోబిన్ కి సంబంధించిన పరీక్షలు నిర్వహిం చి నమోదు చేస్తున్నారని.అలాగే సత్ర చికిత్సలకు అ వసరమైన వారికి ఆసుపత్రికి తరలించి వైద్యం చేస్తు న్నారని తెలిపారుప్రతి గ్రామంలో వెల్ నెస్ సెంటర్ల ఏ ర్పాటు.ఫ్యామిలీ డాక్టర్ విధానం.. ఇంటి వద్దే వైద్యం.. 108– 104 వాహనాల సేవలు. ఆరోగ్యశ్రీ పథకం అ మలు.ఇలా ఏపీలో వైద్య రంగంలో విశేషం మార్పులు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహ నరెడ్డిదన్నారుఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతిని ధు లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# "బంగారు తల్లి" కార్యక్రమం ప్రారంభం

పల్నాడు జిల్లా .నరసరావుపేట .అక్టోబర్ 5. (ప్రజా పాలన ప్రతినిధి): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ,,""బంగారు తల్లి " కార్యక్రమాన్ని నిర్వహించిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఐ.ఏ.ఎస్ , జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ ఐ.ఏ.ఎస్, ట్రైనింగ్ కలెక్టర్ కల్ప శ్రీ ఐ.ఏ.ఎస్ పాల్గొన్నారు.గురువారం నరసరావుపేట మండలం చిన్న తురకపాలెం గ్రామ సచివాలయం దగ్గర "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని జిల్లా వైద్య, విద్యధికారులు, మరియు ప్రజా ప్రతినిధులు వైసిపి నాయకులతో పాటు కలిసి ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .చిన్నతురకపాలెం గ్రామంలో 11 కోట్ల రూపాయలతో సంక్షేమ మరియు అభివృద్ధి ద్వారా చేసిన పనులు వైయస్సార్ పింఛన్ కానుక 485, ఆసరా 403, సున్నా వడ్డీ డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు 670, అమ్మఒడి 369, విద్య దీవన 88, వసతి దీవన 70, వైయస్సార్ చేయూత 252, వైయస్సార్ రైతు



భరోసా 221, వైయస్సార్ పేదలందరికీ ఇల్లు 231, ఆరోగ్యశ్రీ కార్డులు 2813 ఇలా గ్రామంలో నూతన సచివాలయం, రైతు భరోసా కేంద్రం కూడా గతంలో ప్రారంభించడం జరిగింది అని తెలిపారు.జగనన్న ఆరోగ్య సురక్ష నరసరావుపేట నియోజకవర్గం ప్రజల ఆరోగ్యానికి భరోసా ఉచిత వైద్య పరీక్షలతో పాటు వైద్యం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు చేరువ కావడానికి ఇప్పటికే అనేక పథకాలను అందిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి, తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజల సంరక్షణ కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. 45 రోజులపాటు ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమం కొనసాగుతుంది.ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయనున్నారు. ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రతి కుటుంబాలను వైద్య బృందాలు కలిసి 7 రకాల వైద్య పరీక్షలను నిర్వహించనున్నారు. గ్రామాలలోనే సురక్ష క్యాంపులను నిర్వహించి వారికి కావలసిన వైద్య సహాయాన్ని కూడాను అందిస్తారు.జగనన్న ఆరోగ్య సురక్షతో మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రజలకు కావాల్సిన వైద్యం అందించటం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని గ్రామ స్థాయి నుంచి జిల్లా కలెక్టర్ స్థాయి వరకు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములేనని డాక్టర్ గోపిరెడ్డి తెలిపారు. ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిని ఆరోగ్య సురక్ష లో భాగంగా జల్లెడ పట్టి, అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేసి ప్రజలకు కావలసిన వైద్య సదుపాయాలను కల్పిస్తారని కావున ఇటువంటి బృహత్తరమైనటువంటి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజానీకం సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులు, గ్రామాల్లో ముఖ్యంగా మహిళలు రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్నారని డెలివరీ సమయాల్లో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తుందన్నారు. పరిస్థితులను విషమించి తల్లీబిడ్డను కూడా కోల్పోయే దురదృష్టకర సంఘటనలు కూడా మన కళ్ళముందే చూస్తున్నామన్నారు. వీటన్నింటినీ నిర్మూలించాలని ప్రభుత్వం ప్రత్యేకంగా వైయస్సార్ సంపూర్ణ పోషణ ప్లన్ ను తీసుకొచ్చిందని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించి పౌష్టికాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పుట్టిన బిడ్డ దగ్గర నుంచి ఈ రక్తహీనత సమస్యను అధిగమించగలిగితే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష సేకరించిన డేటా ప్రకారం ఎవరు ఏ వ్యాధితో బాధపడుతున్నారన్న వివరాలన్నీ పొందుపరిచేలా వ్యవస్థను రూపొందించారన్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు ఎంపీపీ, జడ్పిటిసి, మండల కన్వీనర్, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, మరియు వైద్యాధికారులు మండల స్థాయి అధికారులు, డీఈవో , డిఎంహెచ్వో , జెడ్పి సీఈఓ తహసిల్దార్ మరియు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఒక నియంత పై పోరాటంలో మేము సైతం అంటున్న తెదేపా కార్యకర్తలు



జగ్గయ్యపేట అక్టోబర్ 5" ప్రజా పాలన ప్రతినిధి చంద్ర బాబు నాయుడు అరెస్ట్ కి నిరసనగా గత 27 రోజు లుగా అనేక గ్రామాల తెదేపా కార్యకర్తలు నాయకులు ఆయనను వెంటనే విడుదల చేయించాలని నిరాహార దీక్షలు చేస్తున్నారు అదే క్ర మంలో గురువారం రోజు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు అధ్యక్షతన వత్సవాయి మండల తె లుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు ఆ ధ్వర్యంలో లింగాల గ్రామ సర్పంచ్ చల్లా విజయలక్ష్మి, ఎంపీటీసీ వేముల శివ, లింగాల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పీట్ల కృష్ణ, గంగవల్లి , పోచవరం గ్రా మ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోట కృష్ణ సార ధ్యంలో "లింగాలగంగవల్లి పోచవరం గ్రామాల తెలు గుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సాముహిక 'రిలే నిరాహార దీక్ష' చేపట్టారు. ఈ దీక్షలో కూర్చున్న వారికి టిడిపి జాతీయ కోశాధికారి నియోజకవర్గం తె లుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్ కండువాలు కప్పి దీక్షను ప్రారంభించారు

## హెూమ్ గార్డ్ కిషోర్ భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట అక్టోబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి: పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న నియోజకవర్గం వత్స వాయి మండలం మక్కపేట గ్రామానికి చెందిన గుడేటి కిషోర్ కారు ప్రమాదంలో



మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ కోశాధికారి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తా తయ్య వారి సోదరులు శ్రీరాం సాయి ప్రసాద్, శ్రీ రాం చిన్నబాబు మరియు మక్కపేట గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు మల్లెల శివ వారి గృహానికి వెళ్లి భౌ తిక కాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు.

## భావితరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట అక్టోబర్5 ప్రజా పాలన ప్రతినిధి అంత ర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరిం చుకొ ని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఉపాధ్యా యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూభవిష్యత్ తరాలను సము న్నతంగా తీర్చిదిద్దడంలో టీచర్లు నిర్వర్తిస్తున్న పాత్ర ప్రశంసనీయమైనదన్నారు. విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులను అ మలు చేస్తూ ప్రపంచ స్థాయి పోటీని ఎదుర్కొనేలా మ న పేదింటి పిల్లలను సుశిక్షితులుగా తయారు చేయ డంలో ధృడసంకల్పంతో కృషి చేస్తున్న టీచర్లందరికీ మరొకసారి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం ఉదయభానుని డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షులు కొమరగిరి భర ద్వాజ్,సెక్రటరీ షేక్ కాలేశా,కోశాధికారి బోనం ప్రతాప రెడ్డి సన్మానించారు

# మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపిస్తే గడ్డి తిని బ్రతకాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 5. ( ప్రజా పాలన ప్రతినిధి): ఏ తప్పు చేయని అవినీతి మచ్చలేని నాయకుడు చంద్రబాబును జైలు పాలు చేసి కోర్టులో సాక్ష్యాలు చూపించలేక నానా అవస్థలు పడుతున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. నరసరావుపేట పట్టణంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద 23వ రోజు జరిగిన నిరసన దీక్షలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి రాష్ట్రాన్ని అదోగతిపాలు చేస్తున్నారు.సైకో పాలన అంతమొందించేందుకు ప్రజలందరూ ఏకతాటిపైకి రావాలి" అని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు.గురువారం నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో వద్ద రిలేదీక్షలకు డా??చదలవాడ అరవింద బాబు,గోనుగుంట్ల కోటేశ్వరరావు,మన్నవ మోహన్ కృష్ణ,వేములపల్లి వెంకట నరసయ్య,డా.నెల్లూరి రమేష్,సిపిఐ నాయకులు కాసా రాంబాబు,టీడీపీ,జనసేన నాయకులు సంఘీబావాన్ని తెలిపారు.రిలే నిరాహారదీక్షలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి టీడీపీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొట్ట కిరణ్,వాసిరెడ్డి రవి,మన్నన్ షరీఫ్,పులిమి వెంకట రామిరెడ్డి,కడియం కోటి సుబ్బారావు,బండారుపల్లి విశ్వేశ్వరరావు,పులుకూరి జగ్గయ్య,శ్రీరామమూర్తి,కూరపాటి శ్రీనివాసరావు,పొనుగోటి శ్రీనివాసరావు,పల్లెల నాగిరెడ్డి,గడిపార్తి సురేష్,గడిపార్తి నరసింహారావు,అబ్బురి శ్రీనివాసరావు,దండ శివరామకృష్ణ,వసంత యలమంద,ఇండ్లమూరి రామారావు,ఆత్తలూరి సాంబశివరావు,పుచ్చాకాయల బసవేశ్వరరావు,పెండ్యాల అప్పారావు,అంకమ్మ చౌదరి,గౌస్ పీరా,బుల్లెట్ బాషా,బోస్,మాబు,కోట హనుమా ప్రసాద్,సంజీవరావు,మల్లవరపు బాబు,చెరుకూరి సురేష్,డౌపాటి శ్రీను,బెల్లం కృష్ణ,నల్లపాటి హరికృష్ణ,నులి రామకృష్ణ,బొప్పన శ్రీకాంత్,దొడ్ల పరమేశ్వరావు,నల్లపాటి చిన్నబ్బాయి,వేముల శివ,గంగ యలమంద,గుత్త సుబ్బారావు,పోక జయమ్మ,వెంకట్నారాయణ,సాంబాశివరావు,నల్లపాటి శివ కుమార్,గాదెల లీల కృష్ణ,గాదెల బాల శ్రీను,దాసరి ఉదయశ్రీ,కనుమూరి లక్ష్మి,భారతి,రంగమ్మ,మొగలిపువ్వ నాగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమం

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :జగ్గంపేట మండలం లో జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పూర్ణిమ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంఅక్టోబర్ 1వ తేదీ నుండి 31 వరకు ప్రాజెక్ట్ పరిధిలో అన్ని గ్రామాలలో జరుగుతాయని, నేడు రాజపూడి గ్రామంలో జరివిస్తున్నామని ఈ కార్యక్రమంలో




న్యూట్రిషన్ కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి, అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే వైఎస్ఆర్ కిట్ రాగి పిండి, అటుకులు, కర్జూరం, చిక్కి, బెల్లం, మరియు బియ్యం, పప్పు, నూనె , పాలు, గ్రుడ్లు తో పాటు మూడు సంవత్సరలోపు పిల్లలకు బాలామృతం ఇస్తున్నాము. వాటితో పాటు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారపదార్థాలను ఏ విధంగా తీసుకోవాలో డిమాన్ స్ట్రేషన్ చేసి చూపిస్తూ.. చిరు ధాన్యాలు,ఆకుకూరలు,పండ్లు, కూరగాయల్లో ఉండే పోషక విలువలను గర్భవతులకు, బాలింతలకు, తల్లులకు కౌన్సిలింగ్ ఇస్తూ ప్రమాదానికి గురయ్యే గర్భవతులు మరియు వయసుకి తగ్గ బరువు ఎత్తు తక్కువ పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట నియోజక వర్గం ఎం ఎల్ ఏ శ్రీ జ్యోతుల చంటిబాబు హాజరై న్యూట్రిషన్ స్టాల్ ను చూసి ఐసిడిఎస్ సిబ్బందినిప్రశంసించారు.జగనన్న ప్రవేశ పెట్టిన ఈ పథకం వలన ప్రతి గర్భిణీ స్త్రీ, బాలింత లబ్ది పొందుతున్నారు.బరువు తక్కువ ఉన్న పిల్లలకు అంగన్వాడీ సిబ్బంది తో పాటు తల్లి కూడా ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు. గర్భవతులకు నా పళ్ళెం, వైఎస్సార్ కిట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఏ జ్యోతుల చంటిబాబు, వైసిపి నాయకులు జ్యోతుల రామస్వామి , వైయస్ఆర్సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం , ఎం పి పి అత్తులూరి నాగబాబు,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పూర్ణిమ సూపర్ వైజర్ అమ్మాజీ, గ్రామ సర్పంచ్ బూసాల విష్ణు మూర్తి , బీసీ కార్పోరేషన్ డైరెక్టర్ ఉయ్యూరి నాని, ఎంపిటిసి లు నంగన నాని, దేవరా రాజు , సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక




కారంపూడి..అక్టోబర్05...ప్రజాపాలన.. ప్రతినిధి.:పట్టణంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం ఉమ్మడి గుంటూరు జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఆదివారం నరసరావు పేట లోనీ శంకర భారతి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అండర్ 18 బాల,బాలికల జిల్లా జట్లు ఎంపికలు జరిగాయి.ఇందులో భాగంగా కారంపూడి బ్రహ్మ నాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారంపూడి కి చెందిన పదవ తరగతి చదువుతున్న షేక్ షారుక్,సి.హెచ్. నగవర్ధన్, కామాక్షి, అనూష లు తొమ్మిదవ తరగతి చదువుతున్న షాన్వాజ్ , ఎనిమిదవ తగతి చదువుతున్న ఏసమ్మ లు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు కు ఎంపికైనట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయులు అనంత శివ తెలిపారు.వీరు ఈనెల 20 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు చిత్తూరు జిల్లా యదమరి గ్రామం లో జరుగు రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీల్లో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు స్వర్ణ రాజు, శ్రీనివాసరావు లు తెలియజేశారు. అనంతరం గురువారం పాఠశాలలో క్రీడాకారులకు జరిగిన అభినందన సభ లో ఉపాధ్యాయనీ, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# కళ్లకు గంతలతో తెదేపా నేతల నిరసన దీక్ష



నరసాపురం, అక్టోబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి.నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 25 వ రోజు గురువారం తెదేపా సీనియర్ నాయకుడు జోగి పండు ఆధ్వర్యంలో కాళీపట్నం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ పొత్తూరి రామరాజు, పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడులు ఇరగదీక్షంలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు కళ్ళకు గంతలు కట్టుకొని ప్రభుత్వం చంద్రబాబును తక్షణమే భేషరతుగా విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో జక్కం శ్రీమన్నారాయణ, జక్కంశెట్టి ఏడుకొండలు, గుబ్బలకొండ, మోకా హరిబాబు, వాతాడి తోకరాజు, మోకా శ్రీను, కోడి సత్యనారాయణ, కడలి శ్రీను, నడింపల్లి శ్యాంకుమార్ రాజు, పితాని రమేష్, అంద్రాజు శ్రీను, జక్కంశెట్టి బాలాజీ, బొక్కా శ్రీను, కడలి ముత్యాలు, బొక్కా ఏడుకొండలు, విప్పర్తి వెంకటేశ్వరరావు, బర్రె కుమార్, మోకా పోతురాజు, బొక్కా నాగరాజు, జోగి ఆంజనేయులు, బొక్కా లక్ష్మణ్, గుడాల నాని, గుడాల సునీత, గల్లా బాబ్జి, కడలి పెద్దిరాజు, ముస్కుడి రవి, ముస్కుడి రాజబాబు, ఆకన సుబ్రమణ్యం, కౌర ఆదిలక్ష్మి, వేగి కుమార్, ఈద విజయరాజు, దండే ధన కుమార్, దొంగ రాజబాబు, పితాని రమేష్, జొన్నల ఏసు, కడలి ముత్యాలరావు, దొంగ పద్మారావు, బస్వాని నాగమణి, మల్లాడి సత్యనారాయణమూర్తి, సందక సురేష్, బళ్ళ శ్రీను, ఐ కృష్ణంరాజు, చెల్లుబోయిన రమేష్, చెల్లుబోయిన కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై అక్రమ కేసులు ఎత్తేయాలని డిమాండ్ చేస్తున్నా

## పార్స్ తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పరమశివన్



ప్రజా పాలన న్యూస్ శ్రీకాళహస్తి :తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని దళిత నాయకులకు న్యాయం జరగట్లేదని దళితుల మీద తప్పుడు కేసులు పెట్టి భయపెడుతున్నారని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పరమశివన్ ప్రస్తుత ప్రభుత్వంపై మండిపడ్డాడు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని గతంలో కొంతమంది భూకబ్జాదారుల చెరలో దళితుల భూములు ఆక్రమించినందువల్ల కొంతమంది దళిత నాయకులు అందులో జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ అడ్డుకోవడం వల్ల ఈ దళితుల భూములు దళితులకు చెందాలి అనే నినాదంతో పోరాట ఉద్యమం దళితుల కోసం దలితలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో దళితులు పట్ల పోరాటం చేస్తున్న పులి శ్రీకాంత్ పై అక్రమ కేసులు పెట్టి తప్పుడు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి ఈ భూ వివాదం నుండి ఎవరు అడ్డు రాకూడదని ఉద్దేశంతో అధికార పార్టీ అండదండతో కొంతమంది స్థానిక నాయకులు కలిసి పులిశ్రీకాంత్ పై తప్పుడు కేసులు పెట్టడం జరిగింది ఈ వివాదంపై అనేకసార్లు పోలీసు అధికారులకు ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టరీ ప్రసాద్ గారికి విన్నవించుకున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సూచనయంగా ఉంది కేసు తప్పుడు కేసు అని దీనికి సంబంధించిన ఆధారాలు కూడా బయటపెట్టిన అధికారులకు చూపించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు ఎందుకని అధికారులని ప్రశ్నించారు కేసు గురించి అనేకసార్లు అధికారులకు చెప్పిన వినిపించుకోకుండా పులి శ్రీకాంత్ పై తప్పుడు కేసులు నమోదు చేస్తూ దళితుల పట్ల వివక్షత చూపుతూ భయపెడుతున్నారు అందుకు సంబంధించి ఈరోజు ప్రెస్ క్లబ్ నందు దళిత నాయకులు అంతా కలిసి పులి శ్రీకాంత్ దళితులను అండగా ఉందామని దళితుల జోలికొస్తే రాజకీయ నాయకుల భవిష్యత్తు మార్చేసత్తా మన దళితులకు ఉందని అది మనం నిరూపించుకోవాలని రాబోయే రోజుల్లో దళితులంత కలిసి పోరాటం చేయాలని తక్షణమే దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని మీడియా మిత్రులు సాక్షిగా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు ఈరోజు మీడియా ముందు న్యాయం కోసం వచ్చామని మీరే న్యాయం చేస్తారని మీడియా మిత్రులకు తెలియజేస్తున్నామంటూ పులి పుష్పలత కోరారుఈ పోరాటం ఇక్కడితో ఆగదంటూ దళితులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి పార్లమెంటు సభ్యుడు పరమశివం గారు అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ప్రముఖ న్యాయవాది ప్రభు పులి పుష్పలత బిట్టు అలియాస్ పవన్ అలాగే ప్రసాద్ గారు తదితరులు పాల్గొన్నారు

## సినిమా షూటింగ్ పర్మిషన్ కోసం జ్యోతుల చంటిని కలిసిన చిత్ర బృందం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:ఇందిరా ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ పైన నిర్మిస్తున్న సినిమా పేరు హర్రర్ విత్ టెర్రర్ అనే తెలుగు మూవీ నిర్మిస్తున్నారు గతంలో పోలవరం పరిసర ప్రాంతాల్లో జరిగింది ఇప్పుడు మళ్లీ జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో ఫారెస్ట్ లో షూటింగ్ చేయాలని అనుకుంటున్నారు దానికోసం డైరెక్టర్ గారు సినిమా బృందం మొత్తం వచ్చి ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుగారిని కలిసి పర్మిషన్స్ కోసమని మాట్లాడటం జరిగింది ఈ సినిమా హర్రర్ అనే సినిమా లేడీ ఓరియంటెడ్ గా ఐదు మంది హీరోయిన్లను పెట్టుకొని ఒక సస్పెన్స్ హర్రర్ థ్రిల్లర్ యాక్షన్ వీటిలో సంబంధించిన మూవీ జరుగుతుంది ఈనెల 10 15 తారీకుల్లో సినిమా బృందం ఇక్కడికి వచ్చి జగ్గంపేటకు వచ్చి ఈ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ చేస్తారని డైరెక్టర్ వంశీ రాజు గారు తెలియజేశారు.

## రేషన్ డీలర్ షాపుల ద్వారా గోధుమపిండి 1కే.జీ చొప్పున 16 /- రూపాయలకు పంపిణీ



పల్నాడు జిల్లా . నరసరావుపేట అక్టోబర్ 5 (ప్రజా పాలన ప్రతినిధి): రాష్ట్రంలోని పేదలకు తక్కువ ధరకు తెల్ల రేషన్ కార్డులు ద్వారా నాణ్యమైన గోధుమపిండిని పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం హర్షనీయమని నరసరావుపేట నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. ప్రతి తెల్ల రేషన్ కార్డుకు 1కే.జీ చొప్పున 16 /- రూపాయలకు అందిస్తున్నామని, ఈ రోజు నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా??గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గోధుమపిండి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల నుండి నియోజకవర్గంలో ప్రతి తెల్ల రేషన్ కార్డుకు పంచదార అర కే.జీ 17/- లకు ఇస్తూ, ఈ నెల నుండి తక్కువ ధరకు అనగా 1 కే.జీ 16/- లకే అధిక పోషక విలువలు కలిగిన ఫోర్టీ ఫైడ్ చెక్కి ఆటా గోధుమ పిండిని కూడా అందిస్తున్నామని కార్డు దారులు అందరూ సద్వినియోగ చేసుకోవాలని నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా??గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబుకి పితృవియోగం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 5: జగ్గంపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాగబాబు తండ్రి అత్తులూరి నాగేశ్వరరావు(90) వృద్ధాప్య సమస్యలతో అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామానికి వెళ్లి అత్తులూరి నాగేశ్వరరావు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి అంజలి ఘటించి అనంతరం నాగబాబు సోదరులు అత్తులూరిసాయిబాబు, శ్రీను బాబులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పైడిపాల సూరిబాబు, ముండ్రు ఎర్రబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, పైడిపాల సత్తిబాబు, వేములకొండ జోగారావు, వెలిశెట్టి శ్రీనివాసరావు, పాస్టర్ వెలిశెట్టి రాంబాబు, ఎంపీటీసీ కానవరెడ్డి రామకృష్ణ, ఉప్పలపాటి బుల్లబు, జాజుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అక్రమ కేసులకు భయపడేది లేదు



భీమవరం, అక్టోబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ భీమవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలలో భాగంగా గురువారం భీమవరం పట్టణ తెదేపా నాయకులు పాల్గొన్నారు. దీక్షాశిబిరం వద్ద రాష్ట్ర పార్టీ కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఓటమి భయంతో చంద్రబాబుతో సహా తెదేపా నాయకులందరిపై అక్రమ కేసులు బనాయించడం జగన్ తుగ్లక్, అరాచక పాలనకు నిదర్శనమని అన్నారు. అక్రమ కేసులకు భయపడమని న్యాయస్థానాల ద్వారా అన్ని కేసులలోనూ నిర్దోషులుగా బయటకు వస్తామన్నారు. శెట్టిబలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు బొక్కా సూరిబాబు మాట్లాడుతూ విజన్ కలిగిన చంద్రబాబును జైలులో ఉంచి పైశాచిక ఆనందాన్ని పొందుతూ అప్పుల రివర్స్ పాలనతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తున్న జగన్ ప్రభుత్వానికి అంతిమ రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. కృష్ణబలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు గంట త్రిమూర్తులు మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్రలో టిడిపి నాయకులపై నమోదైన కేసులలో ఉన్న నాయకులకు, యువగళం టీం సభ్యులకు న్యాయస్థానం నుండి బెయిల్ రావడం సంతోషకరమని త్వరలోనే కేసులనుండి నిర్దోషులుగా బయటకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సయ్యద్ నసీమాబేగం, ఎండి షబీనా, మాదాసు కనకదుర్గ, బి.పద్మ, గంధం రాధ, పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేవు వెంకన్న, గూడూరి సుబ్బారావు, వీరవల్లి శ్రీనివాస్, ఘంటా త్రిమూర్తులు, గునుపూటి తిరుపాల్, ఎద్దు ఏసుపాదం, జంపన ధనరాజ్, బొక్కా సూరిబాబు, కోళ్ల నాగబాబు, బొక్కా చంద్రమోహన్, చల్లబోయిన సుబ్బారావు, పంతం వెంకటసతీష్, పడమట సోమేశ్వరరావు, చెల్లబోయిన కిరణ్ కుమార్, పాలా శ్రీరామదాసు, పామర్తి వెంకటరామయ్య, లంకి చిన్ని, విజ్జురోతు రాఘవలు, కటికల పల్లారావు, ఎలమంచిలి శ్రీనివాస్, అల్లం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై మోడీ ప్రభుత్వం ఉక్కు పాదం



పల్నాడు జిల్లా .నరసరావుపేట .అక్టోబర్ 5( ప్రజా పాలన ప్రతినిధి.): స్వతంత్ర వార్తా పోర్టల్ 'న్యూస్ క్లిక్' పై కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాద నిరోధక చట్టం, పీడీ చట్టం విధించి ఎడిటర్ ని వారి సిబ్బందిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ... పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రెస్ క్లబ్ తరఫున జర్నలిస్టులు అందరూ కలిసి గురువారం నిరసన తెలిపారు, ఈ సందర్భంగా నరసరావుపేట ఆర్డీవో ని కలిసి వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును ఖండించారు, వెంటనే న్యూస్ క్లిక్ సంస్థపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు – బండి శివ (సూర్య దినపత్రిక) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ ఫెడరేషన్ – ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు – జగన్మోహన్ రెడ్డి (వార్త దినపత్రిక) పల్నాడు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు– బుచ్చిబాబు (ప్రజాశక్తి దినపత్రిక)పల్నాడు జిల్లా ప్రెస్ క్లబ్ నరసరావుపేట జాయింట్ సెక్రెటరీ – నందిగం సుధీర్ బాబు (ప్రజా పాలన) క్యాపిటల్ వాయిస్ జిల్లా స్టాపర్ ఆలీ, ప్రోగ్రెస్ యు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి – శ్రీనివాస్ (యథార్థం) జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధి– కొనిజేటి రమేష్ (మీడియా మిత్ర) ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు..

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పవిత్ర రెడ్డి బియ్యపు



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :బాబు అగ్రహారం స్కూల్ నందు జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పవిత్రా రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పెట్టడానికి ముఖ్య కారణం మనము ఏ ఒక హాస్పిటల్ కి వెళ్లాలన్నా కనీసం వెయ్యి రూపాయలు లేనిదే వెళ్లలేని పరిస్థితి. మన బాధ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలుసుకొని ఇంటికి వచ్చి ఆరోగ్య సమస్యలు ఏమున్నాయో డాక్టర్లు ద్వారా తెలుసుకొని వాటి తగిన మందులు ఇవ్వాల్సిందిగా వైద్య అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా శాస్త్ర చికిత్సలు ఏమైనా అవసరమైతే వాటిని తగ్గిన హాస్పిటల్స్ రెఫర్ చేసి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్ కూడా చేపిస్తున్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జగనన్న ఆరోగ్య ఆంధ్రప్రదేశ్. గా తీర్చిదిద్దడానికి ఇంత మంచి కార్యక్రమాన్ని తీసుకొని వచ్చారు. కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈ కార్యక్రమాన్ని ఉపయోగించవలసిందిగా కోరుచున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి మండలం ఇంచార్జ్ వయ్యాల కృష్ణారెడ్డి,గుమ్మడి బాలకృష్ణయ్య,మునిసిపల్ కమిషనర్ రమేష్ బాబు,చిటివేలు జై గోపాల్, బోర్డ్ మెంబర్ సుమతి,ఖోర,ఫజల్,కామి వెంకటేశ్వర్లు,గఫూర్,కొల్లూరు హారి,అస్లం,మురళి యాదవ్,బుషెంద్రమని,ధనలక్ష్మి,ప్రమీల, షర్మిల,దీపిక,జయశ్రీ,సునీత సింగ్,గాధిపాకుల కిరణ్,గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎంఎఫ్ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించిన నెల్లూరు నగర ట్రాఫిక్ డిఎస్పి అబ్దుల్ సుబహాన్



నెల్లూరు , ప్రజాపాలన ప్రతినిధి:ఏపీఎమ్ఎఫ్ నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని టౌన్ హాల్ రీడింగ్ రూమ్ లో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎంఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర ట్రాఫిక్ డిఎస్పి అబ్దుల్ సుబహాన్ పాల్గొని.. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర ట్రాఫిక్ డిఎస్పి అబ్దుల్ సుభహాన్ మాట్లాడుతూ ప్రింట్ %ఁ% ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికీ పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సేవలు ఎంతో అభినందనీయమన్నారు.ఏపీ ఎంఎఫ్ సభ్యత్వ కార్యక్రమం ప్రారంభానికి తనకు ముఖ్య అతిథిగా పిలిచిన ఏపీఎంఎఫ్ నెల్లూరు జిల్లా శాఖ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ ఐ మల్లికార్జున, కో కన్వీనర్స్ ఎం శ్రీహరి,ప్రసాద్, మొహమ్మద్ రఫీ,సీనియర్ జర్నలిస్ట్,అంతిమ తీర్పు తెలుగు దినపత్రిక నెల్లూరు జిల్లా బ్యూరో ఎండి నయీమ్ ఖాన్,ప్రింట్%ఁ%ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు షేక్ సంధాని, మహమ్మద్,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో జగనన్న సురక్ష కార్యక్రమం



కడప జిల్లా బద్వేల్ : బద్వేల్ మున్సిపాలిటీ లోని గాంధీనగర్ లో ఉన్నటువంటి అర్బన్ సెంటర్ దగ్గర మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కార్యదర్శి ఈగ యద్దారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి విచ్చేశారు అనంతరం మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా తెలిపారు ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది ఐ సి డి ఎల్ అధికారులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు ప్రజలు దూరంలో ఉన్న ఆసుపత్రులకు వెళ్ళకుండా ఇంటి వద్దకే వచ్చి వైద్యం చేసేలా జగనన్న ఏర్పాటు చేశారని తెలిపారు ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పతి ఇంటిలోని వారి ఆరోగ్య పరిష్యాలను సంబంధించి రికార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు అంతేకాకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి 104 వాహనంతో వైద్య అధికారి సిబ్బందితో కలిసి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారని అక్కడ అన్ని రకాల మందులు కూడా పొందవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, వార్డు కౌన్సిలర్లు సత్యనారాయణ, అల్లా ప్రకాష్,ప్రభాకర్ రెడ్డి, వైద్యాధికారులు, ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు, నాగభూషణం కాలేజీ విద్యార్థులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తతపరులు పాల్గొన్నారు

## డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం



బద్వేల్ : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ దాసరి సుధా మేడమ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... బద్వేల్ పట్టణంలో లైబ్రరీకి సొంతభవనం లేక అద్దె భవనంలో నడుస్తుంది దాని వలన సరైనటువంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు కావున లైబ్రరీకి సొంత భవనం ఏర్పాటు చేసి అందరికీ అందుబాటులో ఉండే విధంగా డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయాలని కోరుచున్నాము బద్వేల్ పట్టణంలో నిరుద్యోగ యువతీ యువకులు రిటైర్డ్ అయినటువంటి ఉద్యోగస్తులు ఎక్కువ శాతం ఉన్నారు లైబ్రరీలో గ్రూప్ వన్ గ్రూప్ టు ఎస్సై కానిస్టేబుల్ లాంటి పుస్తకాలు నిరుద్యోగ యువతీ యువకులకు అందుబాటులో ఉండే విధంగా పుస్తకాలు ఉంచాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని సొంత భవనం ఏర్పాటు చేయాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ గంగనపల్లి నాగార్జున ఉపాధ్యక్షులు ఆంజనేయులు బాల గురయ్యా ట్రెజరర్ సురేంద్ర తదితరు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గ్రంధికి శుభాకాంక్షల వెల్లువ



భీమవరం, అక్టోబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసును ప్రభుత్వ విప్ గా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసును పార్టీ శ్రేణులతో పాటు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు స్వయంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## 'గుంటూరు కారం' పై క్రేజీ అప్ డేట్ అందించిన 'డీజే టిల్లు'



యువ నటుడు సిద్దు జొన్నలగడ్డ తాజాగా డీజే టిల్లు స్క్వేర్ మూవీలో హీరోగా నటిస్తున్నారు. మల్లిక్ రామ్ తెరకెక్కిస్తున్న ఈ మూవీ త్వరలో ఆడియన్స్ ముందుకి రానుంది. ఇక తాజాగా సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థల పై కళ్యాణ్ శంకర్ తెరకెక్కించిన మ్యాడ్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి చీఫ్ గెస్ట్ గా విచ్చేశారు సిద్దు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్దిసేపటి క్రితమే చినబాబు గారు నాతో మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. ఇవాళ గుంటూరు కారం మూవీలో ఒక సూపర్ సాంగ్ ని తెరకెక్కించారు. ఇటీవల కాలంలో ఇటువంటి సాంగ్ ని నేను చూడలేదు, తప్పకుండా రేపు రిలీజ్ తరువాత ఈ సాంగ్ కి థియేటర్స్ తగలబడిపోవడం ఖాయం అని అన్నారని చెప్పారు. నిజానికి చినబాబు గారు ఎక్కువగా మాట్లాడరని, అటువంటిది ఆయన ఈరోజు ఇలా చెప్పారు అంటే ఇక మీరే ఊహించుకోవచ్చని అన్నారు సిద్దు. మొత్తంగా సూపర్ స్టార్ మహేష్ బాబు గుంటూరు కారం పై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఓవైపు డైరెక్టర్ త్రివిక్రమ్ స్టోరీ, స్క్రిప్ట్, టేకింగ్ ని అదరగొడుతుంటే మరోవైపు మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సాంగ్స్, బీజీఎమ్ ని అత్యద్భుతంగా సిద్ధం చేస్తున్నారని, తప్పకుండా రానున్న సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానున్న గుంటూరు కారం ఆడియన్స్ కి సూపర్ ఫ్యాన్స్ కి ఫుల్ ఫీస్ట్ అందించడం ఖాయం అని తాజాగా ఒక ఇంటర్వ్యూలో భాగం నిర్మాత నాగవంశీ వెల్లడించారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి ఈ మూవీలో హీరోయిన్స్ గా నటిస్తుండగా కీలక పాత్రల్లో రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, జగపతి బాబు, రఘుబాబు, సునీల్, ఆలీ, హైపర్ ఆది నటిస్తున్నారు.

# రామ్ డబుల్ ఆశలు.. ఆ ఇద్దరి చేతుల్లోనే



రామ్ పోతినేని ఇస్మార్ట్ శంకర్ సినిమాతో కెరీర్ లోనే బిగ్గెస్ట్ సక్సెస్ చూశాడు. పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించిన ఆ సినిమాలో మొదటిసారి రామ్ పూర్తి స్థాయిలో తెలంగాణ యాసతో మాట్లాడే ఎంతగానో అట్రాక్ట్ చేశాడు. అంతేకాకుండా ఆ సినిమాకు మ్యూజిక్ కూడా చాలా బాగా హెల్ప్ అయింది. మణిశర్మ అప్పటివరకు వరుస ఫ్లాప్స్ తో సతమతమవుతూ వచ్చాడు. కానీ పూరీ కాంబినేషన్ తో మళ్ళీ బౌన్స్ బ్యాక్ అయ్యాడు. అలాగే పూరి కూడా ఆ సినిమాతోనే సెట్ అయ్యి ఫామ్ లోకి వచ్చాడు అని అందరూ అనుకున్నారు. కానీ మళ్ళీ ఆ తర్వాత లైగర్ సినిమాతో ఊహించని విధంగా డిజాస్టర్ ఎదుర్కొన్నాడు. అయితే ఇప్పుడు మళ్లీ ఇదే కాంబినేషన్లో డబుల్ ఇస్మార్ట్ సినిమా రాబోతోంది. ఈ సినిమాను కూడా దర్శకుడు పూరి జగన్నాథ్ పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా నిర్మించే ప్రయత్నం అయితే చేస్తున్నాడు. బాలీవుడ్ ను అట్రాక్ట్ చేసేందుకు సంజయ్ దత్ ను కూడా రంగంలోకి దింపాడు. అయితే ఈ సినిమా పై రామ్ ఆశలు గట్టిగానే పెట్టుకున్నాడు. తప్పకుండా ఈ సినిమాతో సక్సెస్ అందుకొని మార్కెట్ను పెంచుకోవాలని చూస్తున్నాడు. కానీ దర్శకుడు పూరి మణిశర్మ ఇద్దరు కూడా ఈ సినిమాకు పర్ఫెక్ట్ అవుట్ పుట్ ఇస్తేనే సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ అందుకునే అవకాశం ఉంటుంది. ముందుగా అయితే మణిశర్మ ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ చాన్స్ మిస్ చేసుకోకూడదు. ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత మళ్లీ కాస్త బిజీ అయినా మణిశర్మ ఆ తర్వాత సినిమాలతో వరుసగా నిరాశ పరుస్తూ వచ్చాడు. ఇక ఇప్పుడు డబుల్ శంకర్ తో మ్యూజిక్ తోనే మంచి అంచనాలను క్రియేట్ చేయాల్సిన అవసరం ఉంది. అంతే కాకుండా రామ్ కు కూడా సక్సెస్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇక పూరి కూడా లైగర్ గాయాన్ని మర్చిపోయేలా విధంగా మరో పవర్ఫుల్ సక్సెస్ కొట్టాల్సిన అవసరం ఉంది. రామ్ పోతినేని తన రేంజ్ పెంచుకోవాలి అనుకున్న ప్రతిసారి కూడా డిజాస్టర్స్ ఎదురవుతున్నాయి. ఇస్మార్ట్ శంకర్ తర్వాత అతను తన రేంజ్ అంతకుమించి పెంచుకోవాలని ముందుకు సాగుతున్నాడు. ఇక ఇప్పుడు డబుల్ ఇస్మార్ట్ సక్సెస్ కావాలి అంటే పూరి డైలాగ్స్ స్క్రీన్ ప్లే స్టోరీ చాలా కొత్తగానే ఉండాలి. ఇక మణిశర్మ మ్యూజిక్ కూడా సినిమా విడుదలకు ముందే పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఉంది. మరి రామ్ పెట్టుకున్న నమ్మకాన్ని ఈ ఇద్దరు నిజం చేస్తారో లేదో చూడాలి.

# సంఘవి పెళ్లిలో చాలా ట్విస్టులున్నాయే!



కన్నడ నటి సంఘవి టాలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎన్నో సినిమాల్లో నటించారు. 'తాజ్ మహల్' సినిమాతో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన సంఘవి అటుపై 'ఊరికి మొనగాడు'.. 'తాత మనవడు'..'ఓహో నాపెళ్లంట' లాంటి సినిమాల్లో నటించారు. అయితే 'సింధూరం' సినిమాతో బాగా ఫేమస్ అయ్యారు. నటిగా ఆమెకి ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టిన చిత్రమది. అటుపై 'సూర్యవంశం'.. 'నాయుడుగారి కుటుంబం'..'సరదా బుల్లోడు' ..'సమరసింహారెడ్డి'..' సీతారామ రాజు' లాంటి చిత్రాలతో పాటు కొన్నేళ్ల పాటు టాలీవుడ్ లో తిరుగులేని నటిగా కొనసాగారు. కోలీవుడ్ లోనూ చాలా సినిమాలు చేసారు. చివరిగా తెలుగులో 2005లో 'ఒక్కడే కానీ ఇద్దరు' సినిమాలో నటించారు. ఆ తర్వాత మళ్లీ తెలుగు సినిమాలు చేయలేదు. ఇక మూడు నాలుగేళ్లగా ఇతర భాషలోనూ సినిమాలు చేయలేదు. అయితే ఆమె వ్యక్తిగత జీవితంలో చాలా ఆసక్తికర విషయాలే ఉన్నాయని తెలుస్తోంది. ఆమె కూడా ఆర్దిక కష్టాల జయించేందుకే సినిమాల్లోకి వచ్చారు. అయితే తలపతి విజయ్ సరసన నటించిన సినిమా సంఘవి కెరీర్ ని వ్యక్తిగతంగా టార్గెట్ చేసినట్లు కనిపిస్తోంది.సంఘవిని హీరోగా పెట్టి చంద్రశేఖర్ ఓ సినిమా డైరెక్ట్ చేసారు. ఆ తర్వాత వరుసగా మరో మూడు సినిమాలు తీసారు. అయితే ఈ క్రమంలోనే ఇద్దరు ప్రేమలో పడ్డారని ప్రచారం సాగింది. అది నచ్చని విజయ్ తండ్రి కారణంగా సంఘవికి కోలీవుడ్ లో అవకాశాలు లేకుండా చేసారని ప్రచారం సాగింది. ఇక రామానాయుడు సురేష్ ప్రొడక్షన్స్ లో ఆమె ఎన్నో సినిమాల్లో నటించారు. ఆ సమయంలోనే 'శివయ్య' సినిమాని డైరెక్ట్ చేసిన సురేష్ వర్మతో ప్రేమలో పడింది. అటుపై వివాహ బంధంతో 2000 లో ఒకటయ్యారు. అయితే ఈ పెళ్లి సంఘవి తల్లిదండ్రులకు ఇష్టం లేదు. దీంతో అప్పటి నుంచి కుటుంబ సభ్యులతో తెగ దెంపులు చేసుకుని వచ్చేసింది. ఆ తర్వాత సినిమాల్లో అవకాశాలు తగ్గడం...ఏడాదికే భర్త తో వివాదలు మొదలయ్యాయి. దీంతో ఇద్దరు విడాకులతో వేరయ్యారు. సురేష్ వర్మ వ్యక్తిగత టార్చర్ కారణంగానే విడాకులు తీసుకున్నారు అన్నది అప్పట్లో సంచలనంగా మారింది. ఆ తర్వాత కొన్నాళ్లకి తల్లి ఓ ఎన్ ఆర్ ఐ సంబంధం చూసిందిట. కానీ కొన్ని కారణాల తో అది సాధ్యపడలేదు. అటుపై కర్ణాటకకి చెందిన ఐటీ సంస్థ అధినేత వెంకటేషన్ ని 2016లో పెళ్లి చేసుకుంది. ప్రస్తుతం ఆ దంపతులుకు మైసూర్ లో స్థిరపడ్డారు.

## ఓటీటీలో స్ట్రీమింగ్ కి వచ్చేసిన "మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి"




మన టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి హీరోయిన్ గా చాలా కాలం గ్యాప్ అనంతరం చేసిన అవైటెడ్ సినిమానే "మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి". మరి అనుష్క స్టార్ పవర్ కి తోడుగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పొలిశెట్టి హీరోగా అంతేకాకుండా ప్రమోషన్స్ లో కూడా సినిమాని ప్రేక్షకుల్లో మరింత బలంగా తీసుకెళ్లేందుకు అయితే చాలా కష్టపడ్డాడు. ఫైనల్ గా మంచి ఫలితాన్ని తన ఖాతాలో వేసుకోగా ఇప్పుడు ఈ అవైటెడ్ సినిమా ఓటీటీలో అయితే అలరించేందుకు వచ్చేసింది. మరి ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకోగా ఇందులో ఈ చిత్రం పాన్ ఇండియా భాషల్లో అయితే ఇప్పుడు స్ట్రీమింగ్ కి వచ్చేసింది. మరి ఇప్పుడు చూడాలి అనుకునేవారికి అయితే ఈ వీకెండ్ లో ఈ చిత్రం మంచి ఎంటర్టైనర్ గా నిలుస్తోంది. ఇక ఈ చిత్రానికి మహేష్ బాబు అనే కొత్త దర్శకుడు పని చేయగా యూవీ క్రియేషన్స్ వారు నిర్మాణం వహించారు.

# యూఎస్ లో రికార్డ్ కొడుతున్న "లియో" ప్రీసేల్స్!




ఇళయ దళపతి విజయ్ జోసెఫ్ హీరోగా త్రిష హీరోయిన్ గా దర్శకుడు లోకేష్ కనగ రాజ్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం "లియో" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం ఇపుడు రిలీజ్ కి రాబోతుండగా మేకర్స్ ట్రైలర్ ని కూడా రిలీజ్ చేయబోతున్నారు. ఇక ఈ ట్రైలర్ లాంచ్ కోసం ఇప్పుడు సిద్ధం చేస్తుండగా ఇంకా ఈ ట్రైలర్ రాక ముందే యూఎస్ ప్రీమియర్స్ సేల్ లో అయితే రికార్డ్స్ కొడుతోంది. ఇంకా ట్రైలర్ కూడా రాక ముందే యూఎస్ లో తమిళ సహా తెలుగు ప్రీ సేల్స్ లో హాఫ్ మిలియన్ మార్క్ ని ఇంకా చాలా రోజులు సమయం ఉన్నప్పటికీ కొట్టేసింది. దీనితో లియో పై ఉన్న హైప్ కోసం ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దీనితో అయితే రిలీజ్ నాటికి ఈ మార్క్ 1 మిలియన్ కంటే ఎక్కువే ఉంటుంది అని చెప్పడంలో సందేహం లేదు. ఇక ఈ భారీ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా 7 స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహించారు.

# కంప్లీట్ స్టార్ లా మనోళ్లకి సాధ్యం కాదా?



మాలీవుడ్ లో కంప్లీట్ స్టార్ మోహన్ లాల్...బాలీవుడ్ కిలాడీ అక్షయ్ కుమార్ ఎంత బిజీగా ఉంటారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. మోహన్ లాల్ ఏడాదికి కనీసం ఐదారు సినిమాలైనా రిలీజ్ అయ్యేలా ప్లాన్ చేసుకుంటారు. డే అండ్ నైట్ షూటింగ్ లు చేస్తారు. ఆయన సినిమాలు పూర్తిచేసి రిలీజ్ చేయడం అన్నది కేవలం మోహన్ లాల్ కే చెల్లింది. ఆ విషయంలో తనని చూసి నేర్చుకోవాలని మమ్ముట్టి సైతం నర్మగర్భంగా చెబుతుంటారు. నేటి తరం యువత ఆయన స్ఫూర్తితో ఎక్కువ సినిమాలు చేయాలని సూచిస్తుంటారు. ఇక బాలీవుడ్ లో అక్షయ్ కుమార్ కూడా అంతే బిజీగా ఉంటారు. ఏడాదికి కనీసం నాలుగు లేదా ఐదు చిత్రాలతో ప్రేక్షకుల ముందుకొస్తారు. చిన్న..పెద్ద అనే తేడా లేకుండా వచ్చిన ఏ అవకాశం వదిలిపెట్టరు. సినిమా ఎంత వేగంగా పూర్తి చేసి రిలీజ్ చేసాం? అన్న కోణంలో కిలాడీ వేగం కనిపిస్తుంది. రాబోయే రెండేళ్లకి సంబంధించి అక్షయ్ షెడ్యూల్ ఎంత టఫ్ గా ఉందో ప్రస్తుతం చేస్తోన్న సినిమాలు సంఖ్య చూస్తే అర్దమవుతుంది. పదికి పైగా సినిమాలు నిర్మాణ దశల్లో ఉన్నాయి. వాటిలో కొన్ని సినిమాలు కొన్ని వారాల్లో విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. 'మిషన్ రాణిగంజ్' ఈ శుక్రవారం విడుదలవుతెంది. ఇదొక సర్వైవల్ థ్రిల్లర్. అలాగే 'వేదాత్ మరాఠే వీర్ దౌడ్లే సాత్' సెట్స్ లో ఉంది. నవంబర్ లో ఈ సినిమా రిలీజ్ కానుంది. 'బడే మియాన్ చోటే మియాన్'.. 'స్కై ఫోర్స్'..' సూరరై పొట్రు రీమేక్' .'హేరా ఫేరి 3'.. 'శంకర' లాంటి సినిమాలు కూడా షూటింగ్ దశలో ఉన్నాయి. ఇంకా 'హౌస్ఫుల్ 5'.. 'వెల్‌కమ్ 3' ..'సింఘమ్ ఎగైన్' వంటి ఫ్రాంచైజీ చిత్రాలు కిలాడీ హ్యాండ్స్ లోనే ఉన్నాయి. ఇంకా షారుక్ ఖాన్... సల్మాన్ ఖాన్..అమీర్ ఖాన్ లాంటి హీరోలు లాంగ్ గ్యాప్ తీసుకున్నా! ఒకేసారి వాళ్లు చేసిన సినిమాలు ఒకదాని వెంట ఒకటి రిలీజ్ అయ్యేలా పక్కా ప్లాన్ చేసుకుంటారు. షారుక్ నటించిన 'పఠాన్'..'జవాన్' ఈ ఏడాది అలాగే రిలీజ్ అయ్యాయి. 'డుంకీ'తో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అయితే టాలీవుడ్.. కోలీవుడ్ హీరోలకు మాత్రం ఇలా అక్షయ్ కుమార్.. మోహన్ లాల్ లా సినిమాలు చేయడం మాత్రం సాధ్యపడటం లేదు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.